



# 24న సింహాగిరిపై దీపావళి

**- అదేరోజు నరకచతుర్ధశి వేడుకలు - అమావాస్య తిరువీధికి సన్నాహాలు**

**- ఏర్పాట్లు చేస్తున్న ఆలయవర్గాలు**

సింహాచలం, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలో అత్యంత పేరుగాంచిన సింహచలం శ్రీవరాహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ఈనెల 24న దీపావళి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతీఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా అంగరంగవైభవంగా జరిపించేందుకు ఆలయ వర్గాలు ఏర్పాట్లు ప్రారంభించాయి. 25న సూర్యగ్రహణం రావడంతో ఈ ఏడాది దీపావళి పర్వదినం రోజే నరకచతుర్ధశి వేడుకను నిర్వహించేందుకు అధికారలు సన్నా హలు చేస్తున్నారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా జరపడంతో పాటు అమావాస్య సందర్భంగా అదే రోజు రాత్రికి తీరువీధి మహోత్సవాన్ని మాడవీధుల్లో వైభవంగా జరపనున్నారు. బుధవారం సింహద్రినాధుడును మిగతా 7లో

## జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా

# పూర్ణామార్కెట్ బంద్



**చరిత్రలో తొలిసారి నిరసన తెలిసిన మార్కెట్ వ్యాపారులు-వెలవెల బోయిన మార్కెట్ పరిసరాలు-ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

నిత్యం వేలాది మంది వినియోగదారులతో కళ కళలాడే పూర్ణామార్కెట్ బంద్ అయ్యింది. జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా విశాఖ చరిత్రలో మొదటి సారి 600 వందల నుంచి 700 వందల మంది పూర్ణామార్కెట్ వ్యాపారులు నిరసన తెలుపుతూ మార్కెట్‌ను బంద్ చేశారు. వ్యాపారులు రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తన నిరసన వ్యక్తం చేశారు. ఆశీలు, యూజర్ చార్జీలు, పార్కింగ్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నులపై మిగతా7లో





# చంద్రబాబు, బాలకృష్ణలిద్దరూ చరిత్రహీనులే!

**ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్దిదారులకు ఫలాలు**

**రాహుల్ భారత్ జోడో విఫలయాత్ర ఏపీలో పూర్తిగా విఫలం**

**భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం**

**ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి**



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

అధికారం కోసం పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర టీడీపీ అధినేత చంద్రబాబుదైతే.. కన్న తండ్రికే ద్రోహం తలపెట్టిన చరిత్ర బాలకృష్ణదని, ఇద్దరూ చరిత్రహీనులుగా మిగిలారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వెల్లడించారు. చరిత్రలోకి తొంగి చూసే 1296లో జలాలుద్దీన్ ఖిల్జీని విందుకు పిలిచి అల్లుడు అల్లాఉద్దీన్ ఖిల్జీ హత్య చేసి తనను ఢిల్లీ సుల్తానుగా ప్రకటించుకున్నాడన్నారు. అలాగే 1657లో ఔరంగ్‌జేబు తన తండ్రి, మొఘల్ చక్రవర్తి షాజహాన్‌ను నిరాద్రక్షిణ్యంగా సింహాసనం నుంచి కూలదోసి, చనిపోయే వరకు జైల్లో బంధించాడని వివరించారు. ఈ సంఘటనలతో పోల్చి చూస్తే ఎవరిని ఎవరితో పోల్చవచ్చో ప్రజలు ఇట్టే నిర్ణయించుకోగలరని ఆయన పేర్కొన్నారు.

### ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా లబ్దిదారులకు ఫలాలు

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడేళ్ళ నాలుగు నెలల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,74,931 కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. ఎటువంటి లంచాలు, వివక్షకు తావులేకుండా ఫలాలు లబ్దిదారులకు నేరుగా అందించేందుకు డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) అమలుచేస్తే, గత టీడీపీ ప్రభుత్వం మిగతా7లో

# మెరుపులాంటి వేగంతో అలుపెరగని ప్రయాణం

**-అలసట దరిచేరని సహనం -మాడుగుల గ్రామస్థుల ప్రశంసలు : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**







అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మెరుపులాంటి వేగం, అయిన అలుపెరగని ప్రయాణం, అలసట దరిచేరని సహసం, ముత్యాలనాయుడుకే సొంతం అని మాడుగుల గ్రామస్థులు ప్రశంసించారు. మాడుగుల నియోజకవర్గం మాడుగుల సచివాలయంలో రెండవ రోజు ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పార్టీలకు అతీతంగా ప్రశంసలు గ్రామంలో రెండవ రోజు పర్యటించారు. మంత్రి ముత్యాలనాయుడుకు బీజేపి నాయకుడు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పై హర్షం వ్యక్తం మిగతా7లో

# గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున**



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి(ఘోషా స్పత్రి) అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆస్పత్రికి నూతనంగా మెటర్నిటీ ఓటి, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆస్పత్రి భవన మరమ్మతులకు, కార్ల పార్కింగ్ షెడ్డుల నిర్మాణం, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం, అదనపు మరుగుదొడ్లు నిర్మాణం, జనరేటర్ నిర్వహణ షెడ్డు నిర్మాణం తదితర అంశాలపై ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో ఇటీవల పేషంట్ల కోసం ఏర్పాటు చేసిన వసతి రూములను కలెక్టర్ తనిఖీ చేసి అక్కడున్న పేషెంట్లతో మాట్లాడి వారికి మరేమైనా అదనంగా సౌకర్యాలు కావాలా? అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను డ్యూటీలో వున్న నర్సులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మరో విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న 20 పడకల ఏసీ షెడ్డును కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రెండు వారాల్లో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రిలో కిటికీలకు దోమతెరలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి విజయలక్ష్మి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు, సోషల్ వర్కర్ ఆర్.రవికుమార్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్‌కు చిరునామా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

**ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్**




విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

సక్సెస్‌కు చిరునామా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. బుధవారం రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ క్లబ్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ కలాం రచయితగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, మళ్ళీ ఉపాధ్యాయుడిగా మారిన వ్యక్తిని.. సక్సెస్ అని పిలవడానికి అనేక సంఘటనలు రుజువుచేశాయని పేర్కొన్నారు. అతని ప్రతి పుస్తకం కళాఖండాలు అని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాంతో తన అనుభవాలను, అతని విజన్ 2020 కాన్సెప్ట్‌ను బాలమోహన్‌దాసు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ కలాం బాటలో రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ నడుస్తోందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గురు సభ్యులు కొత్తగా క్లబ్‌లో చేరారు.





7లో

## పవన్‌కి ఆవేశం తప్ప ఆలోచన లేదు

**రాజకీయ ఉగ్రవాదిలా ప్రవర్తిస్తున్నారు**
**జనసేనను 'బాబూ సేన' అని మార్చుకో**
**పవన్‌కళ్యాణ్‌పై ఫైర్ అయిన 'కొండా'**




7లో

## అమరావతే రాజధాని

**జనసైనికులపై అక్రమ కేసులు నమోదు అక్రమం**
**రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ విఫలమైంది**
**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు**

## ప్రతి గడపలో 'ఈర్లె'కు బ్రహ్మరథం!





7లో

# అవినీతికి అడ్డా.. లైంగిక వేధింపులు ఓ లెక్క...!

**- చోడవరం ఉపఖజానా శాఖ**

**- మొన్న అవినీతిపై విచారణ.. నేడు లైంగిక వేధింపులపై విచారణ**




చోడవరం, అక్టోబరు 19, ప్రభాతవార్త

చోడవరం ఉప ఖజానా శాఖ అవినీతికి అడ్డాగా మారిపోయిందని బహిరంగంగా విమర్శలు వస్తూనే వున్నాయి. ఈ విమర్శలు వుండగానే తాజాగా ఉపఖజానా కార్యాలయంలో లైంగిక వేధింపులు కూడా పెరుగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క పనికి ఒక్కో ధరలు కూడా నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పదేపదే చెబుతున్నప్పటికీ అదే స్థాయిలో అధికారులు చేతివాటం పెరుగుతూ వస్తుంది. ఇందుకు ఉదాహరణ చోడవరం ఉపఖజానా శాఖ అవినీతికి నిలువుటద్దం. చోడవరం ఉపఖజానా శాఖ చేయి తడపనిదే బిల్లు కదలదు. లొంగిదీసుకోనిదే కాగితం కదలదు. చోడవరం ఉపఖజానా కార్యాలయం పరిధిలో దేవరపల్లి, కోటపాడు, చీడికాడ, కలిపి చోడవరంలో ఉపఖజానా శాఖ కార్యకలాపాలు సాగుతుంటాయి. సుమారు మూడు వేల పైబడి ఉద్యోగులు, సుమారు వెయ్యిమంది పింఛనర్లు ఈ మిగతా7లో

## రక్తదానం చేద్దాం - ప్రాణాలను కాపాడుదాం: సబ్ కలెక్టర్ అభిషేక్

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రక్తహీనతతో, ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని దానం చేసి వారి ప్రాణాలను కాపాడుదామని అల్లూరి జిల్లా పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ అన్నారు. బుధవారం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం ఎంతో మంచి కార్యక్రమన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి రక్త దానం చేయడం వలన వారి ప్రాణాలను కాపాడినవారిమవుతామని చెప్పారు. అదేవిధంగా ఇటువంటి శిబిరాలు వలన మానవత్వం కూడా బైటపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సబ్ కలెక్టర్ అభిషేక్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. రక్తదాన శిబిరంలో సుమారు వందమంది వరకు రక్తాన్ని దానం చేసినట్టు విలేకరులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపిడిఓ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. బుధవారం మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ 1లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ప్రతి గడపకు స్వయంగా వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎవరికి ఏఏ పథకాలు అందాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సువర్ణ పాలనతో అందరి హృదయాలను తాకుతున్న ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అద్భుత పాలనకు రా ష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఏజెన్సీ లో వైకాపా పాలనలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడున్నర ఏళ్ళ పాలనపై ప్రజల అభిప్రాయాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తమకంతా మేలే జరిగిందని, తమ పిల్లలు చక్కగా చదువుకుంటున్నారని, తామంతా ఆనందంగా గడుపుతున్నామని ఈ సందర్భంగా పద్మాపురం పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు తెలియజేశారు. పద్మాపురం 1 గ్రామ సచివాలయం పరిధిలోని గత్తరగుడ, పద్మాపురం ప్రదాన కేంద్రంలోని సుమారు 673 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రభుత్వ శాఖ ల అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియా క్యాంపెయిన్

అరకులోయ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



స్థానికప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 పథకం లో భాగంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆదేశాలకు అనుగుణంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. కె. భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ సూచనలను అనుసరించి కళాశాల ప్రాంగణంలో, మార్కెట్లో ప్లాస్టిక్ వేస్ట్‌ను సేకరించి గ్రామ పంచాయితీ పెదలబుడు వారికి 60 కేజీలను వైస్ ప్రిన్సిపాల కె.పద్మలత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాగ్రామ పంచాయితీ వారు కళాశాలల ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, ఎన్.నాగేశ్వరరావు, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

## నాగబాబుకు అరుదైన అవార్డు

అరకులోయ, అక్టోబర్ 19 ప్రభాతవార్త




భారతదేశం మొత్తానికి ప్రతిష్టాత్మకంగా భావించదగ్గ కార్యక్రమాలు ఉన్నత విద్యా రంగంలో భవిష్యత్తులో కీర్తించ దగ్గవి అయిన నైపుణ్యాభివృద్ధి కోర్సుల కొరకు కంటెంట్ జనరేషన్, శిక్షకులకు శిక్షణ ఈ రెండు కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించి నందుకు గాను ఈ నెల 18న విజయవాడలో కమిషనర్ ఆఫ్ కొలిజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ జి.సత్యనారాయణ చేతుల మీదుగా అరకు డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న పసుపులేటి నాగబాబుకు అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భగత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులో సర్వీసులో చేరిన తక్కువ వ్యవధిలో ఇటువంటి గౌరవం దక్కడం ప్రశంసనీయం అన్నారు.

## ఇన్సురెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి పిలుపు

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాడేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకా రంతో ప్రభుత్వ ఉదో ్యగులకు ఆర్థిక అవగాహన కార్యక్రమం హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీన (గురువారం)పాడేరు, పెదబయిలు మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్టు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి తెలిపారు. కావునా ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక అవగాహన సదస్సుకు విధిగా హాజరుకావాలని శేషాద్రి పిలుపు నిచ్చారు. హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో జరిగిన ఆర్థిక అవగాహన సదస్సులో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి తమ సాలరీ బ్యాంక్ అకౌంట్‌ను నిర్వాహణ, వివిధ రకాల ఇన్సురెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని శేషాద్రి పిలుపు నిచ్చారు. ఆర్థిక అంశాలపై ఉద్యోగుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎస్‌బిఐ మేనేజర్ ఎస్.శ్రీధర్‌బాబు, జి.మాడుగుల మండల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.సత్యనారయణ, గౌరవ అధ్యక్షులు మత్స్యరాస మత్స్యరాజు, సిఏహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.చిట్టిబాబు, పాడేరు మండల ప్రధానకార్యదర్శి సిహెచ్ ఆదినారాయణ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాలు సాగు దిగుబడిపై రైతులకు శిక్షణ

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




పాడేరు మండలం కిండంగి పంచాయితీ సేరిబయలు గ్రామంలో జోడ్ల రీసోర్స్ సెంటర్ వద్ద ఎస్ఎస్‌పి వారి సహకారంతో స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో మిరియాలు సాగు మరియు విలువ హెచ్చింపుపై రైతులకు బుధవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో మిరియాలు దిగుబడితో పాటు తెల్ల మిరియాలు ప్రోసెస్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. మిరియాలలో గ్రేడింగ్ పద్ధతులు మరియు జాతీయ స్థాయిలో రీసోర్స్ పర్సన్ ఎన్ఎల్‌బి పంతులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ,జి.మాడుగుల మండలాల నుంచి 30 మంది రైతులు శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్మైల్ సంస్థ డైరెక్టర్ మురళి ,సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్లుమెట్ట పాఠశాలలో నాడు -నేడు పనులను ప్రారంభం

### ఎస్టీ కమీషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ ముల్లు మెట్ట ఎంపిపి పాఠశాల అభివృద్ధికి రూ/- 12 లక్షల రూపాయలు నాడు-నేడు కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నాడునేడు పనులను రాష్ట్ర ఎస్టీ కమీషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్ బుధవారం నాంఛనంగా నాడు నేడు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబరికి సురేష్‌కుమార్, తడిగిరి సర్పంచ్ పెనుమాల రంజిత్ కుమార్, వైస్ సర్పంచ్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, విద్యాకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు

### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఉసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న పి.గొందూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో స్టాక్ నిల్వలకు సంబందించిన నిల్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీటి సదుపాయాలను, రికార్డులను పిడి తనిఖీలు నిర్వహించారు. వసతి గర్భిణీ భోజనం సదుపాయాలను అక్కడ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తను అడిగితెలుసుకున్నారు. ఎంకె వీధి అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా పిడి సూర్యలక్ష్మి తనిఖీ చేసారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీకి వచ్చి భోజనం చేసేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు రాని గర్భిణీల పరిస్థితులను గుర్తించి వారికి క్యారేజ్ బ్యాక్సు రూపంలో అందించడానికి అంగన్‌వాడీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని పిఓ సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల బరువు, ఎత్తు పొడుగులను పిడి సూర్యలక్ష్మి పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ భవన నిర్మాణాలను, సదుపాయాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీవిఘ్నేశ్వర ఆలయానికి ఎనిమిది కేజీల కంచు గంట విరాళం

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నక్కపల్లి గ్రామంలో గల జాతీయరహదారిని ఆనుకుని ఉన్నవీవర్సుకోలనీ వద్ద అత్యంత ప్రతి ష్టాత్మికంగా నిర్మించబడుతున్న శ్రీవిఘ్నేశ్వర ఆలయం నిర్మాణానికిరోజురోజుకూ ఆదరణ పెరుగుతుంది. ఇందులో భాగంగా వీవర్సుకోలనీకి చెందిన కల్లూరి సత్తిబాబు కల్లూరి మంగ దంపతులు గుడికి అవసరమైన ఎనిమిది కేజీల కంచుగంటను విరాళం గాఅంద చేసారు. వారిని కమిటీవారు అభినందించారు. కమిటీసభ్యులు మామిడివరహాలబాబు, లోవరాజు, మహేష్, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## జైసమాచార చట్టం మండల శాఖఅధ్యక్షులుగా అడ్డూరి

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



జైసమాచార చట్టం నక్కపల్లి మండల శాఖఅధ్యక్షులుగా నక్కపల్లి పట్టణానికి చెందిన అడ్డూరి లోవరా జును నియమిస్తూ జైసమాచార వ్యవస్థాపకులు డాక్టర్ సుమిత్ర ఆనంద్ రాష్ట్రగౌరవఅధ్యక్షులు చల్లాపద్మావతిలు ఉత్తర్వులు జారీ చేశారు. తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎపిజిడబ్ల్యుఎస్ఇ మండలశాఖ అధ్యక్షులుగా సునీత

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామసచివాలయ ఉద్యోగుల అసోషియేషన్ మండలశాఖ మహిళాఅధ్యక్షురాలుగా మండలంలోని డిఎల్‌పురంగ్రామంలో మహిళాపోలీసుగా పనిచేస్తున్న సునీతను ఏకగ్రీవంగా ఎన్నికచేసారు. రాష్ట్రసంఘం అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు అసోసియేషన్ రాష్ట్రనాయకులు జిల్లాఅధ్యక్షకార్యదర్శులు ఆదేశాలమేరకు జరిగిన ఎన్నికల్లో మండలశాఖ మహిళాఅధ్యక్షురాలుగా సునీత ఎన్నికయ్యారు. తనను మండలశాఖ అధ్యక్షులుగా ఎన్నికచేసిన సంధర్భంగా మండలశాఖన్యాయకత్వానికి జిల్లాన్యాయకత్వానికి సాటి సచివాలయవార్డు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సచివాలయ వార్డు వాలంట్రీలు మహిళా ఉద్యోగుల సమస్యలపై వాటి పరిష్కార దిశగా పనిచేస్తానని మండలశాఖ అధ్యక్షులు కంబాలరాజు, కార్యదర్శి శేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత జోడో యాత్రలో పేట కాంగ్రెస్ నాయకులు

### రాహుల్‌ను కలిసిన భుర్తి ఏసు

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



భారత్‌జోడో యాత్రలో భాగం గా ఏపీ నుంచి ప్రారంభమైన యాత్రలో భాగంగా కర్నూల్ వద్ద రాహుల్ గాంధీ యాత్రలో పాయకరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండలంలోని దేవవరంకి చెందిన భుర్తి ఏసు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏసు రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.



ఏసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నానని చెబుతూ ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖరే విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సంపద కేంద్రానికి మరమ్మత్తులు

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి చెత్తసంపద కేంద్రానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మరమ్మత్తు పనులను చేపట్టారు. ఎండివో దెందుకూరి సీతారారాజు ఇవోఆర్టీ వెంకట నారాయణలు పరిశీలించారు.



పనులను వేగ వంతం చే యాలని కార్యదర్శి పివిపి రాజశేఖర్‌కు ఆదేశించారు. ఉపసర్పంచ్ వీసం రాజు ఉన్నారు.



ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల, అధ్యక్ష, కార్యదర్శులు కంబాల రాజు, శేఖర్ మహిళా కార్యదర్శి సునీతలు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోఆర్టీ వెంకటనారాయణను కలిసి కార్యర్గ వివరాలను తెలియజేసిన దృశ్యం. (ప్రభాతవార్త- నక్కపల్లి)

## ఏపీ నైపుణ్యాభివృద్ధిలో త్వరలో స్కిల్ కాలేజీ ప్రారంభం

నర్సీపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ ప్రారంభించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయి కృష్ణచైతన్య రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ సహకారంతో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో ముందుగా స్కిల్ కాలేజీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ స్కిల్ కాలేజీలో మూడు కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. మెకాట్రోనిక్స్ డిజైనర్ అండ్ సిస్టమ్ ఇంటిగ్రేటర్, ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీర్ మెకానికల్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్ ఇంజనీర్ కోర్సులపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణకాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారని, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కలిగిన అర్హత గల నిరుద్యోగ యువత వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9959377669, 9948183865, 77948 40934, 0891-2704010 నెంబర్లలో సంప్రదించాలని అధికారి కృష్ణచైతన్య తెలిపారు.

## వైద్యవృత్తి నుంచి ఉన్నత విద్యకు వెళ్తున్న డాక్టర్ ప్రణతికి అభినందన సభ

గొలుగొండ అక్టోబర్ 19, ప్రభాతవార్త




కృష్ణాదేవిపేట ప్రాధమిక అరోగ్యకేంద్రంలో వైద్యసేవలు అందిస్తు ఉన్నత విద్యకు వెళతున్న డాక్టర్ వాసిరెడ్డి ప్రణతికి అభినందన సభ ఏర్పాటు చేసి ఘంగా విడ్కోలు నిర్వహించారు. అల్లూరి పార్కులో ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారిగా మూడేళ్ళుగా కృష్ణాదేవిపేటలో పనిచేస్తు తనకు పిజిలో అవకాశం రావడంతో ఉన్నత చదువుకు వెళుతున్నట్లు తెలిపారు. తన పిజి చదువుల కోసం వెళుతున్న సందర్భంగా తనను ఇంతగా గౌరవిస్తు అభినందనలు అందించిన ప్రతీఒక్కరి ప్రేమకు కృతజ్ఞతులు తెలిపారు. అలాగే తమ వృత్తికి ఏప్పుడు అండగా నిలచిన తమ భర్త సర్సీపట్నం టౌన్ ఎస్ఐ గోవిందరావు, తల్లిదండ్రులు ప్రోత్సహం ఇంతటి గోప్ప స్ధానంలో పిలిపిందన్నారు. రోగులకు సేవలు అందింస్తు మూడు సంవత్సరాలు కృష్ణాదేవిపేటలో సంతృప్తికరమైన సేవలు అందించానన్నారు. స్ధానిక నాయకులు, ప్రజలు, తోటి సిబ్బంది, సహయక సిబ్బందితో కలిసి పనిచేసిన ప్రతి క్షణం రాభోవు రోజుల్లో తీపిగుర్తులుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏర్పాటు చేసిన అబినందన సభకు వచ్చిన స్ధానిక ప్రాధమిర ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, తోటి సిబ్బంది, అశవర్కుర్లు డాక్టర్ ప్రణితిని ఘనంగా తస్కరించారు. అనతరం ఇక్కడే విందు ఏర్పాటు చేసి అతిద్యం ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో కృష్ణాదేవిపేట, గొలుగొండ, దౌనూరు, కోయ్యూరు, కంఠారం పిహెచ్‌సి వైద్యాధికారలు హరిప్రవీణ్, మనోజ్, శ్యామ్‌కుమార్, అశ్వని శైలజ, అనిల్, లలిత, ప్రణతి తల్లిదండ్రులు, సమయక సిబ్బంది పాల్గోన్నారు.

## ఆదాయంపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలపై చూపని ఆర్‌టీసి

గొలుగొండ అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆర్‌టీసి అధికారుల అధాయంపై చూపు తున్న శ్రద్ధను బస్సుస్టాండ్‌ల్లో అందించే సౌకర్యాలపై ఉండకపోవడంతో ప్రయానికలు పలు ఇబ్బందులు ఏదుర్కోవలసి వస్తుంది. ఎఎల్ పురంలో అర్‌టీసి కాంప్లక్సు అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఏజెన్సీకి ముఖధ్వారం కావడంలో నిత్యం ప్రయాణికులతో నిండిఉండే అర్‌టీసి డిపో ప్రయాణికులకు అసౌకర్యాలతో దర్శినమిస్తుంది. చిన్న పాటి వర్షాం పడినా డిపో అవరణ మెత్తం చెరువులా మారి ఒక్కడ అడుగు పెట్టాలో తెలియని మారుతుంది. దీంతో గోయ్యలు ఏక్కడ ఉన్నాయె తెలియక పిల్లలు, పెద్దలు, విద్యార్థులు ఇబ్బందులు ఏదుర్కోటుంన్నారు. తాము ప్రాయణం చేయాల్సిన బస్సు కాంప్లక్సుకు వస్తే ఏక్కోందుకు నానా అవస్ధలు పడుతున్నారు. ఏక్కడ నీటీలో పడతామె తెలియని స్ధితిలో అర్ధంకాక అయెమయంగా ఉందటున్నారు. బస్సు ఓక ఓడ్డువైపు చేరేవరకు వేచిఉండి అనతరం బస్సులోకి ఏక్కాల్సిన స్ధితి ఉందని ప్రయానికులు వాపోతున్నారు. ఇక్కడ నుండి ఏప్రాంతానికి ప్రయాణం చేయాలన్నా ఈబస్సు స్టాండ్‌కు వచ్చి ఇక్కడకు వచ్చే బస్సుల్లో ప్రయాణం చేయాలి. అలాగే ఇక్కడ తాగునీరు కోసం ఏర్పాటు చేసిన అర్ఓర్ పనిచేయడం లేదు. మరుగుదోడ్లు నిర్వహణ లేదు, పుట్‌పాత్ పూర్తిగా నీరు, గోతులతో నిడి ఉంటుంది. ప్రయాణికులకు ఇలా ఏన్నాళ్లు ఈ కష్టాలో అర్‌టీసి అధికారులే చెప్పాలి. తక్షణం ఫ్లాట్‌ఫామ్ సరిచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్ధానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని కాగితలో ప్రతిష్టాత్మికంగా నిర్మించిఉన్న దుర్గమ్మ ఆలయంలోని ఆలయ వార్షికోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు ఆలయంలోనికి చేరుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మూడురోజులపాటు వార్షికోత్సవం సంధర్భంగా భజన కార్యక్రమాన్ని మూడురోజులపాటు జరిగిన అనంతరం 22న భారీ అన్న సమర్పణ కార్యక్రమం జరుగుతుందని ఆలయకమిటీ తెలియచేసారు.

## మంత్రి సిదిరిని కలిసిన మోసా అప్పలరాజు

పాయకరావుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



జాతీయమత్స కారుల సంఘం నూతన అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన మంత్రి సిదిరి అప్పల రాజును జాతీయ మత్సకారుల సంఘం రాష్ట్రనూతన అధ్యక్షులు మోసా అప్పలరాజు మర్యాద పూర్వకంగాకలిసారు. త్వరలో విజయవాడలో జాతీయ మత్సకారుల సంఘం ఏపీ నూతన సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి సిదిరి అప్పలరాజును మోసా అప్పల రాజు ఆహ్వానించినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని రాజయ్యపేటదొండవాక గ్రామంలో హెటిరో డ్రగ్సుకంపెనీ వ్యర్ధపదార్థాలను సముద్రంలోనికి వదలడం వల్లమత్సజలసంపదకు నష్టం జరిగిందని మంత్రి దృష్టికి మోసా అప్పలరాజు వివరించారు. ఈవిషయంపై చుట్టుప్రక్కల గ్రామాలవారితో మాట్లాడి న్యాయం చేస్తానని మంత్రి సిదిరిఅప్పలరాజు హామీ ఇచ్చినట్లు మోసా అప్పలరాజు ఈ సందర్భంగా తెలియచేసారు. మంత్రి అప్పలరాజును కలిసిన వారిలో జాతీయ మత్సకారుల సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకాక్షరిఉన్నట్లు మోసా తెలిపారు.

## అరకులోయలో చదువే నీ ఆయుధం - చేరుకో గమ్యం చిత్రం ప్రీ రిలీజ్

### ఉపాధ్యాయుని పాత్రలో నటించిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రాజకీయ రంగంలో తన కంటూ ఓ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మరో వైపు సినీ రంగంలో మంచి సందేశాన్ని ఇచ్చే చదువే నీ ఆయుధం-చేరుకో నీ గమ్యం లో ఉపాధ్యాయునిగా నటించి అందరి వాడిగా నిలిచారు. ఈమేరకు స్థానిక పున్నమి వేలి ఇష్టాగోష్టి సమావేశం మందిరంలో బుధవారం చదువే నీ ఆయుదం చిత్రంకు సంబందించిన ఆడియో, వీడియో లాంచ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ చదువే నీ



ఆయుధం చిత్రం లో ఉపాధ్యాయునిగా నటించడం ఎంతో ఆనందంగా ఉందని, దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హృదయ స్పందనతో తీసిన ఈ చిత్రంలో ఉపాధ్యాయునిగా నటించడం జీవితంలో మరువలేనిదిగా పేర్కొన్నారు. గతంలో తాను టీచర్ గా పనిచేసిన అనుభవంతో ఈ సినిమాలో నటించడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే సిఎం జగన్మోహన్ రెడ్డి ఉదే ్ధశ్యమన్నారు. చదువే ప్రధాన లక్ష్యంగా నిర్మించిన ఈ సినిమాలో అమ్మ ఒడి, నాడు నేడు కార్య క్రమాల ఉద్దేశాలను తెలియపరి చారన్నారు. చదువే నీ ఆయుదం చిత్రం విడుదల తరువాత చదువుకునే వారి సంఖ్య మరింత



పెరుగుతుం దన్నారు. చదవు అనే అంశంపై సినిమా తీయడం గొప్ప విషయమని చెప్పారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకొని, బంగారు భవిష్యత్‌ను పొందాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ దత్తాత్రేయ ఎంటర్‌ప్రైజెస్ బేనర్ లో మంచి ఉద్దేశ్యంతో దర్శకుడు లూటుకుర్తి త్రినాధరావు తీసిన చదువే నీ లక్ష్యం చిత్రం విజయవంతం కావాలని, ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. చక్కటి సందేశాన్నిస్తూ అద్భుత సన్నివేశాలతో తెరకెక్కించిన ఈ చిత్రం కు నిర్మాతగా వ్యవహరించిన సొన్నతి రామ నిర్సింహులుకు, చిత్రం యూనిట్‌కు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఈ సందర్బంగా తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిత్రం యూనిట్ సభ్యులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## జనసైనికులపై తప్పుడు కేసులు మాఫీ చేయాలి

### టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు

ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



విశాఖ ఎయిర్ పోర్టు వద్ద మంత్రులపై జరిగిన దాడి ఘటనలో అరెస్టు అయిన జనసేన నేతలను బుధవారం సాయంత్రం విశాఖ సెంట్రల్ జైలులో కలిసేందుకు వెళ్ళిన టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడుకి అనుమతులు లేవని జైలు అధికారులు వెనక్కి పంపించేశారు. దీంతో ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన నేతలను, కార్యకర్తలను అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయడం దారుణమని మండిపడ్డారు. ఏ పార్టీ నాయకుడైన, ఏ పార్టీ కార్యకర్తయిన ఈ సమాజంలో మాట్లాడితే కేసులు పెడతారా.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం పోలీసులు లేకుండా పాధయాత్రలు చేయగలరా... దమ్ముంటే చేయు అంటూ సవాలు విసిరారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎయిర్ పోర్టు నుండి ర్యాలీగా వెళ్తుంటే తన కార్యకర్తలను రచ్చగొట్టే విధంగా రింగుల రాణి రోజా కారులోకి వెళ్ళిపోతూ అసభ్యంగా వేలు చూపించి జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసైనికులను సంఘీబావం తెలిపేందుకు ఉదయాన్నే జైలు అధికారులను సంప్రదించి అనుమతులు తీసుకున్నానని, తీరా నర్సీపట్నం నుండి ఇక్కడకు వస్తే అనుమతులు లేవని చెప్పి వెనక్కి పంపించడం విడ్డురంగా ఉందన్నారు. బహుశా సీఎం జగనో.. లేక భారతమ్మో లేక విజయసాయిరెడ్డిగాని జైల్ అధికారులకు ఫోన్ చేసి అనుమతి ఇవ్వద్దని చెప్పి ఉంటారన్నారు. పోలీసు అధికారులు కళ్ళు తెరిచి జనసైనికులపై అన్యాయంగా పెట్టిన కేసులను మాఫీ చేసి న్యాయపరంగా, చట్టపరంగా వెళ్ళాలని కొరుకుంటున్నానన్నారు.

## సెల్ఫీ వీడియో తీసుకొని యువకుని ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దొండపర్తిలో కలకలం సృష్టిస్తుంది. స్థానిక రామాలయం వద్ద నివాసముంటున్న బోను కిషోర్ మంగళవారం రాత్రి సెల్ఫీ వీడియో తీసుకొని, అనంతరం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కిషోర్ తండ్రి గతంలో చనిపోవడంతో అమ్మ సోదరి ప్రస్తుతం ఉన్నారు. తనకు బ్రతకాలని లేదని, నాన్న దగ్గరికి వెళ్లి పోతున్నానని, కారణం చెప్పనని, అమ్మని జాగ్రత్తగా చూసుకోవాలని చెల్లెకు చెబుతూ దిగిన సెల్ఫీ వీడియో బయటపడింది. అయితే ప్రేమ వ్యవహారం కారణంగానే కిషోర్ ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో నాలుగో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎట్టకేలకు మాకవరపాలెం చవిటి గెడ్డ గట్టుకు మోక్షం

మాకవరపాలెం అక్టోబరు 19 ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ మాకవరపాలెం చవిటి గెడ్డపై ఉన్న చెత్తను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ ప్రారంభించారు. ఈమేరకు బుదవారం మాకవరపాలెం పంచాయితీ పాలకులు,అధికారుల చోరవతో ప్రొక్లెన్ సహాయంతో భారీగా ఉన్న చెత్తలను ట్రాక్టర్లుతో మరో చోటకు తరలించే కార్యక్రమం చేపట్టారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పంచాయితీ పరదిలో డంపింగ్ యార్డ్‌గా మారిన చవిటి గెడ్డ గట్టుకు విముక్తి కలిగినట్లయ్యింది. మరి ముఖ్యంగా నర్సీపట్నం- తాళ్ళపాలెం ప్రధాన రహదారిని అనుకొని ఉన్న చవిటి గెడ్డ గట్టుపూనే పంచాయితీ వ్యర్థాలు గత కొనేళ్లుగా వేస్తున్నారు. రోడ్డు ప్రక్కనే చెత్తాచెదారం వేయడంతో అధికాస్త మురికి కూపంగా మారింది. దీంతో రహదారి గుండా ప్రయాణించే వాహనదారులకు తీవ్రస్థాయిలో దుర్గంధం వెదజల్లుతుంటే ప్రయాణికులు భరించలేని స్థితి ఏర్పడింది. ఇదే గెడ్డపై నుంచే మాకవరపాలెం చెందిన రైతులు మార్గం కావడంతో వారి నానాఅవస్థలు పడుతున్నారు. ఎట్టకేటకు పంచాయితీ పాలకులు పంచాయితీ అధికారుల చొరవతో దీనికి మోక్షం కలిగింది. చెత్త తలింపుతో వాహదారులతోపాటు పొలాల్లోనికి వెళ్లే రైతులు ఊరిపి పీల్చుకోవడమే కాకుండా అనంధం వ్యక్తపరుస్తున్నారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము సర్పంచ్ భర్త టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకరమణ పంచాయితీ కార్యదర్శి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ విస్తరణలో మధురవాడ బ్రాంచ్ ప్రగతి

పిఎంపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన అత్యాధునిక కంటి వైద్య సేవలందిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి దృష్టి సమస్యలతో బాధపడుతున్న దాదాపు 3 లక్షల 93 వేల మంది జీవితాల్లో వెలుగు నింపింది. శంకర్ ఫౌండేషన్ సంస్థ విశాఖపట్నం జిల్లా సరిహద్దు ప్రాంతమైన మధురవాడ పరిసర గ్రామాల ప్రజలకు తన సేవలను చేరువలో అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో సంస్థ 3వ బ్రాంచ్‌ను మధురవాడలోని డి మార్ట్ ఎదురుగా 2 సంవత్సరాల కిందట ప్రారంభించింది. ఈ బ్రాంచ్ నందు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆపరేషన్ థియేటర్‌తో సహా సమగ్ర కంటి పరీక్షల నిర్వహణకు కావల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ బ్రాంచ్ నందు నిష్ణాతులైన వైద్యుల సహకారంతో ఇప్పటివరకు 629 కాటరాక్ట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఇక్కడ గ్లకోమా, రెటీనా సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి టెలీ ఆప్తల్మాలజీ ద్వారా నిపుణుల సలహాలు కూడా అందించడం జరుగుతోంది. శంకర్ ఫౌండేషన్ మధురవాడ బ్రాంచ్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దీపావళి పండుగ పురస్కరించుకొని నవంబర్ నెలాఖరు వరకు కాటరాక్ట్ శస్త్రచికిత్స చేసుకొనే ప్రతీ ఒక్కరికి వెయ్యి రూపాయలు, ఓపీ సేవలపై పది శాతం రాయితీ ఇవ్వడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంస్థ మేనేజింగ్ ట్రస్టీ మణిమాల మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి వైద్యసేవలను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తేవడం సంస్థ ముఖ్యఉద్దేశ్యమని దాన్ని సాకారం చేయడానికి సంస్థలో ఉన్న డాక్టర్లు, సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) కె.బంగార్రాజు, ఎజిఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, బాలకృష్ణలిద్దరూ చరిత్రహీనులే!

5వపేజీ తరువాయి

అమలుచేసింది డీపీటీ అంటే.. దోచుకో, పంచుకో, తినుకో అన్నట్టు వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు.

### రాహుల్ భారత్ జోడో విఫలయాత్ర ఏపీలో పూర్తిగా విఫలం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో విఫలయాత్ర ఏపీ రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. గతంలో రాష్ట్ర విభజనకు చంద్రబాబు.. కాంగ్రెస్ పార్టీకి సహకరించినప్పటికీ, చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి కేంద్రీకరణ ఉద్యమం 'అమరావతి'కి సహకరించేందుకు రాహుల్ గాంధీ కనీసం ఒక్క కారణమైనా చూపగలరా? అని ప్రశ్నించారు.

### భూ వివాదాల్లేని గ్రామాల సాక్షాత్కారమే జగనన్న లక్ష్యం

భూ వివాదాలు, భూ తగాదాలు లేని గ్రామాల సాక్షాత్కారమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష' పేరుతో పందేళ్ళ తర్వాత సమగ్ర భూ సర్వే చేపట్టిందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంపై సమీక్షించిన ముఖ్యమంత్రి సమగ్ర భూ సర్వే ఫలాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారని అని వివరించారు. వందేళ్ళ తరువాత సంపూర్ణంగా సమగ్ర భూసర్వే చేపడుతున్నట్టు వివరించారు.

## జీవీఎంసీ, పోలీసుల తీరుకు నిరసనగా పూర్ణామార్కెట్ బంద్

5వపేజీ తరువాయి

ఉన్న జీవీఎంసీ అధికారులకు వ్యాపారులు పడుతున్న ఇబ్బందులపై కనీసం దృష్టి సారించకపోవడంతోపాటు తోపుడు బళ్ళ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమకు అన్ని విధాలా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. తమ దుకాణాల ఎదుట స్థలాన్ని చిరు వ్యాపారులు ఆక్రమించి, వచ్చిపోయే కస్టమర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తమ వ్యాపారాలకు గండికొడుతున్నారన్నారు. జగదాంబ నుంచి వన్‌టౌన్ వెళ్ళే ప్రధాన రహదారి నుంచి దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్ళే మెయిన్‌రోడ్డులో వన్‌వే నిబంధనలు ఉన్నా పోలీసులు కనీసం పట్టించుకోవడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ కారణంగా తాము తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని వాపోయారు. కోట్లరూపాయలు పెట్టుబడి పెట్టి వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటున్న తమకు తోపుడు బళ్ళు అడ్డంగా పెట్టడం రాత్రి పగలూ తేడా లేకుండా ఆటంకాలు కలిగిస్తుండడంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే చిరువ్యాపారులు సమిష్టితో దౌర్జన్యాలకు దిగుతున్నారని దీన్ని అడ్డుకోవాల్సిన పోలీసులు, జీవీఎంసీ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ సమస్యను గాలికి వదిలేస్తున్నారని వర్తక సంఘం ప్రతినిధి గోపాల్ ఆరోపించారు. నిత్యం పూర్ణామార్కెట్‌కు సరుకుల ఎగుమతికి, దిగుమతులకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాటి రాకపోకలకు రోడ్లపై వెలిసిన చిరువ్యాపారల దుకాణాలు అడ్డంకిగా మారి నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నమవుతోంది. దీనికి తోడు పండుగల సమయంలో నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాది మంది వినియోగదారులు పూర్ణామార్కెట్‌కు వస్తుండడంతో సరైన పార్కింగ్ సదుపాయం లేక నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని వ్యాపారులు వాపోతున్నారు. మామూళ్ళ మత్తులో అధికారులు వ్యాపారుల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఈ కారణంగా తాము ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. చిరువ్యాపారులు, తోపుడు బళ్ళ వ్యాపారుల నుంచి తమకు రక్షణ కావాలంటూ డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై తాము జీవీఎంసీ, పోలీసులకు అనేక పర్యాయాలు వేడుకున్నా సమస్య మాది కాదంటే మాది కాదంటూ తప్పించుకుపోతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తాము ఆందోళనను ఉదృతం చేస్తామని మార్కెట్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.

## 24న సింహగిరిపై దీపావళి

5వ పేజీ తరువాయి

దర్శించుకున్న అప్పన్న ధర్మకర్తలు మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దీపావళికి సంబంధించి ఆలయ వర్గాలు చేస్తున్న ఏర్పాట్లు పండుగలు నిర్వహణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూర్యగ్రహణం సందర్భంగా 25న తిరుమంజనం, మహాసంప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తమకు తెలిపారని శ్రీనుబాబు చెప్పారు.

## మెరుపులాంటి వేగంతో అలుపెరగని ప్రయాణం

5వపేజీ తరువాయి

చేస్తున్నారు. తాగునీటి సమస్యలకు స్వస్తి చెప్పారు. మాడుగులలో త్వరితగతిన తాగునీటి అవసరాలను తీర్చేందుకు 6.5 కోట్ల రూపాయలను మంజూరు చేశామని మంత్రి గ్రామస్థులకు వివరించారు. డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

## అమరావతే రాజధాని

ప్రభాతవార్త, విశాఖపట్నం

అమరావతే ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అని, దీనికి భారతీయ జనతాపార్టీ కట్టుబడి ఉందని, అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు స్పష్టంచేశారు. బుధవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి యుతంగా పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులపై వైసీపీ ఎంపీ నేతృత్వంలో దాడులకు తెగబడటం దుర్మార్గపు చర్య అని దీన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. కోర్టు అనుమతితో యాత్ర చేస్తున్న రైతులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీ గూండాలకు అండగా నిలబడి మరీ రైతులపై దాడులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. వైసీపీ లాంటి చెత్త ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. పవన్ కల్యాణ్‌ను ఎయిర్‌పోర్టులో అడ్డుకుని ఆంక్షలు విధించడం సరికాదన్నారు. స్వచ్ఛంగా వచ్చిన క్యాడర్‌పై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయం ఆశన్నమైందన్నారు. జనసేన, బీజేపీ పొత్తు కొనసాగుతోందని, భవిష్యత్‌లో కూడా కొనసాగుతుందన్నారు. టీడీపీతో పొత్తు విషయం జాతీయ నాయకత్వం చర్చిస్తుందన్నారు. అమరావతి రైతులకు మద్దతుగా బీజేపీ ఒక పాదయాత్ర మొదలు పెట్టబోతోందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిష్టు పరశురాంపై దాడి అప్రజాస్వామికం

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త.



నేషనల్ న్యూస్ ఎడిటర్ కోయిలాడ పరుశురాం పై జరిగిన దాడి అప్రజాస్వామికమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్, సామాజిక వేత్త గుండుపల్లి సతీష్ డిమాండు చేశారు. దాడి అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరుశురాంను బుధవారం పరామర్శించి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి చర్యను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశిస్తూ మీడియా ప్రతినిధుల రక్షణకై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఎందని కోరారు. సమాజంలో ఇటువంటి అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని కోరారు.

## జర్నలిస్టు పరశురాంకు ఫోన్లో పరామర్శించిన క్రైమ్ ఏడీసీపీ గంగాధరం

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త.

రైస్ మాఫియా దాడికి గురైన నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక ఎడిటర్ కోయిలాడ పరుశురాంను బుధవారం ఏడీసీపీ గంగాధరం ఫోన్లో పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. నేరస్తుల పై తగిన సెక్షన్ల కింద కేసులు నమోదుకు చర్యలు చేపడతామని అన్నారు. అవినీతి, అక్రమాల పై నిరభయంగా వార్తలు రాసే పత్రికా విలేకర్లపై దాడులు జరపడం విచారకరమని అన్నారు.

## సమాజసేవ కోసం పనిచేసే వ్యక్తులకు మంచి గుర్తింపు ఉంటుంది

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త



సమాజ సేవ కోసం పనిచేసే వ్యక్తులకు మంచి గుర్తింపుతో పాటు మానసిక ఆనందం కలుగుతుందని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధానకార్యదర్శి డి.ఆదినారాయణ అన్నారు. ఉక్కు మాజీ ఉద్యోగి, సేవ కార్యకర్త మంత్రి మోహన్‌రావు పట్నాయక్ అభినందన సభ బుధవారం రాజా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పెదగంట్యాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్‌రావు చేసిన సేవలు విశేషమని ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో చేసిన సేవ మరువలేనిదాన్నరు. ఇంటక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ జీవితంలో సేవ చేసే అవకాశం కొద్ది మందికి మాత్రమే వస్తుందని ఆది మోహన్‌రావు పట్నాయక్‌కు రావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎన్.రామారావు, గొందేశి మహేశ్వరరావు, మార్టుపూడి పరదేశి, డి.సాధురెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, ఎల్లేటి శ్రీనివాసరావు, నామాల పెంటయ్య, డీవీ రమణ, పల్లం అప్పలరాజు, నరవ శ్రీను, పొట్నూరు నాగేంద్ర, గంగవరం గోపి, అధికారులు డాక్టర్ లుగున్, టొప్నో, మంత్రి నరసింహామూర్తి, బీంప్రసాద్, సీజీఎం సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటక్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త



కర్మాగారం సెంట్రల్ స్టోర్ కూడలి ఇంటక్ పాయింట్ వద్ద స్టీల్ ఇంటక్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా స్టీల్ ఇంటక్ చీఫ్ పాట్రాన్ మంత్రి రాజశేఖర్ హాజరయి మాట్లాడుతూ ఉక్కు కార్మికుల బోనస్ సమావేశం నిన్న ఎన్‌జేసీఎస్ మీటింగు ఢిల్లీలో జరిగిందని ఎట్టకేలకు ఉక్కు కార్మికులకు 40500 రుపాయలు బోనస్ రూపంలో ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించిన ఇంటక్ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డికి స్టీల్ ఇంటక్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కూడా కార్మికులకు బోనస్ డబ్బులను దీపావళి ముందుగా 31వేల రుపాయలను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 29వ తేదీన జరగనున్న త్రిప్పుసొసైటీ ఎన్నికలలో ఇంటక్ ప్యానల్ నుండి పోటీ చేస్తున్న 5గురు అభ్యర్ధులను గెలిపించాని ఉక్కు కార్మికులను, అధికారులను కోరడం జరిగింది. నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ కార్మికులకు ఎన్నో ఆర్ధిక, సామాజిక భద్రత కల్పించిన యూనియన్ ఇంటక్ అని కార్మికులకు అధికారులుగా చేసి జేఓ పాలసీ మలుచేసింది ఇంటక్ అని కార్మికుల ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం రానున్న త్రిప్పు సొసైటీ ఎన్నికలలో ఇంటక్ ప్యానల్ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కారు రమణ, కొమ్ము ప్రసాద్, రమణయ్య, నాయక్, నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, బంటు రాము, ఇంటక్ ప్యానల్ అభ్యర్దులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ ప్రగతిలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకం

### ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం సహకారం ఎంతో కీలకమని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని సందర్శిం చిన నెక్కంటి సీఫుడ్స్ లిమిటెడ్ ఎండిఎన్ వెంకట్‌తో తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా నెక్కంటి సీ ఫుడ్స్ సంస్థ ఏయూతో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఏయూతో ఏర్పాటు అవుతున్న ఇంక్యుబేషన్, స్టార్టప్ కేంద్రాల ప్రగతి పనితీరును వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలను తెలియజేశారు. ఏయూలో నూతన విద్యావిధానానికి అనుగుణంగా సమీకృత పీజీ కోర్సును ఫుడ్‌సైన్స్‌లో అందించడం జరుగుతోందని వివరించారు. ఏయూలో నెక్కంటి చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఏయూ కె వి గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను సందర్శించారు. నెక్కంటి సీ ఫుడ్స్ ఎండి ఎన్ వెంకట్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం సాదిస్తున్న ప్రగతిని తాను తెలుసుకుంటున్నానని నేడు ప్రత్యక్షంగా గమనించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేస్తామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిపాదనలను స్వాగతించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలో 'ఈర్లె'కు బ్రహ్మరథం!

(ప్రభాతవార్త- విశాఖపట్నం)





అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల మం డలంలోని మాడుగుల గ్రామంలో బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తనయ ఈర్లె అనురాధకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్ర మంలో భాగంగా మాడుగుల గ్రామంలో జగనన్న అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను స్థానిక ప్రజలకు వివరించారు. ప్రతి గడపకూ వెళ్లిన ఈర్లె అనురాధను గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. యువతీ యువకులతో పాటు వృద్ధులను కూడా అప్యాయంగా పలకరిస్తూ... జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? ఈర్లె ఆరా తీయడంతో పాటు.. మీకు తోడుగా జగనన్న వున్నారంటూ వారికి వివరించారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఈర్లె అనురాధకు జనం పూలమాలలతో ముంచేత్తుతూ.. నిరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్‌కి ఆవేశం తప్ప ఆలోచన లేదు

విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కి ఆవేశం ఆకాశమంత ఉన్నా... ఆలోచన మాత్రం అవగింజంత కూడా లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ ఎద్దేవా చేశారు. సొంతంగా పార్టీని నడపలేక పక్క పార్టీల రోడ్డు మ్యాప్ కోసం ఎదురుచూసే స్థాయికి దిగజారిపోయారని విమర్శించారు. బుధవారం ఉదయం మద్దిలపాలెం సమీపంలో వున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఇటీవల జనసేన అధ్యక్షుడిలా కాకుండా.. బిన్ లాడెన్ బావమరిదిలా మాట్లాడారని, అది పార్టీ సమావేశం అనుకుంటున్నారా? లేదా? లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధ సంఘం అని పవన్ అనుకున్నారో అర్థం కావడం లేదని ఆయన వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్‌కు.. ఆ రాజ్యాంగం ప్రకారం ఒకరిని పీక పిసికి చంపేస్తాను అని అంటే.. దానికి రెండేళ్ళు జైలు శిక్ష అని తెలియదా? అని రాజీవ్ గాంధీ ప్రశ్నించారు. జనసేన నడిచేది భారత రాజ్యాంగం ప్రకారం కాదని.. బాబు రాజ్యాంగం ప్రకారం నడుస్తోందన్నారు. అసలు చంద్రబాబు చేత, చంద్రబాబు వల్ల, చంద్రబాబు కొరకు పనిచేస్తున్న పార్టీ జనసేన పార్టీ కాబట్టే.. ఇకనైనా జనసేన అని కాకుండా బాబూ సేన అని పార్టీ పేరు మార్చుకుంటే మంచిందని ఆయన సలహా ఇచ్చారు. పవన్‌కళ్యాణ్ వీర ఆవేశం చూస్తుంటే... వైఎస్సార్‌సీపీని ఎంత తిడితే అంత ప్యాకేజీ ఎక్కువ వస్తుందనే ఆలోచనతో పవన్.. అలా ప్రవర్తిస్తున్నాడేమో అని కొండా రాజీవ్‌గాంధీ అనుమానం వ్యక్తంచేశారు. నిజంగా కాపులకు అన్యాయం జరిగినప్పుడు పవన్‌కళ్యాణ్ ఏనాడైనా స్పందించారా?, ముద్రగడపై అంత దాడి జరిగితే కనీసం పరామర్శించారా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ సొంత అన్న మెగాస్టార్ చిరంజీవిని బాలకృష్ణ అవమానిస్తే ఎందుకు కనీసం ఖండించలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. వంగవీటి రంగా హత్యకు కారణమైన చంద్రబాబు పంచన చేరి నిసిగ్గుగా రంగా హత్యకు అందరూ బాధ్యులు అని అంటావా? నిజమైన కాపు కుల ద్రోహి పవన్ కళ్యాణేనని ఆయన స్పష్టంచేశారు. పవన్‌కళ్యాణ్ తన చెప్పు.. నీ చెప్పు చేతల్లో పెట్టుకోకపోతే భవిష్యత్‌లో చెప్పు దెబ్బలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆ దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం వున్నంతవరకు.. పది మంది చంద్రబాబులొచ్చినా.. వెయ్యిమంది సోము వీర్రాజులు కలిసి వచ్చినా... ఆయన్ని ఏమీ చేయలేరని, కనీసం తాకలేరని కొండా రాజీవ్‌గాంధీ స్పష్టం చేశారు.

## అవినీతికి అడ్డా.. లైంగిక వేధింపులు ఓ లెక్క...!

5వపేజీ తరువాయి

ఖజానా సేవలో సేవలు అందుకుంటున్నారు. ప్రతి బిల్లు కూడా సీఎంఎస్ఎస్ ద్వారా బిల్లులు పంపుతారు. అవినీతికి అవకాశం లేకుండా నిరంతరం పర్యవేక్షించవలసిన ఉపఖజానా అధికారి అవినీతికి పాల్పడుతుంటే ఎవరితో చెప్పుకోవాలని ఉద్యోగులు లబోదిబో మంటున్నారు. విశ్రాంత ఉద్యోగులు చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఒక రేట్ నిర్ణయించారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే పదిశాతం నిధులు చేరయితడపాల్సిందే. లేదంటే బిల్లులో లోపాలు వున్నాయని పక్కన పెట్టేస్తారు. తనకు అనుకూలంగా వున్న ఉద్యోగులకు, ఉద్యోగం చిన్నదైనా పెద్దపీట వేస్తారు. ఈ విషయంలో జిల్లా అధికారి కూడా ఎస్టీవోను మందలించినట్టు సమాచారం. ఈ మధ్యకాలంలో ఒకరిని లంచం గురించి వేధిస్తుంటే చోడవరం ఎస్‌టీవోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా ఖజానా అధికారి సుభాషిని చోడవరం వచ్చి విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు.

### లైంగిక వేధింపులకు తెరలేపిన చోడవరం ఉపఖజానా శాఖ

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చోడవరం ఉపఖజానా శాఖ ఇప్పుడు తాజాగా లైంగిక వేధింపులకు తెరలేపిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. చోడవరం సబ్‌ట్రెజరీలో తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసు ్తన్న ఒక మహిళ ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేశారు. కె.కోటపాడు మండలం పనిచేస్తున్న మహిళ ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురి చేస్తూ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆమె బిల్లు పట్టుకురావాలని మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడినట్టు సమాచారం. మాటల్లో చెప్పుకోలేని విధంగా ప్రవర్తించేవాడిని ఈ పథకాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనిపించేదని ఈ సందర్భంగా కన్నీరు, మున్నీరుగా వాపోయారు. ఈ విషయాన్ని అనేకసార్లు వైద్య ఆరోగ్యశాఖ మినిస్ట్రీ రియల్ స్టాఫ్ అసోసియేషన్‌కు ఎన్జీవో సంఘాలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వేధింపులు ఎక్కువ కావడంతో నా భర్తతో కలిసి రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ మోహనరావుకు నా పరిస్థితిని వివరించి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ట్రెజరీ అధికారి ఆదేశాల మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అనకాపల్లి ట్రెజరీ అధికారి సుభాషిని విచారణ జరిపామని పై అధికారులకు నివేదిక పంపుతామని తెలియజేశారు.

### చోడవరం ఉపఖజానా శాఖాధికారి వివరణ

చోడవరం ఉపఖజానా శాఖ అధికారి రామారావును వివరణ కోరగా నేను ఎలాంటి లైంగిక వేధింపులు గాని అవినీతికి పాల్పడ్డలేదని కొందరు కావాలనే దురుద్దేశ్యంతో తనపై బురద జల్లుతున్నారని ఆయన వివరించారు. చోడవరంలో తను సస్పెండ్ అయితే నా సీటుపై కొంతమంది వ్యామోహంతో ఈ అభూయిత్యాలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు.

## 98వ వార్డులో బిజెపి ఆధ్వర్యంలో పట్టభద్రులు ఓట్లు రిజిస్ట్రేషన్

సింహచలం ప్రభాతవార్త

98వ వార్డులో బిజెపి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లు రిజిస్ట్రేషన్ కార్యక్రమం బుధవారం స్థానిక కల్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ పాల్గొని ఓటరుప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బసవ. అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్సి మెర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాధవి చార్లస్, పూడిపెద్దశర్మ ,పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డు వెంకన్నపాలెం నీటి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ సుధ

గాజువాక, అక్టోబర్19, ప్రభాతవార్త



పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ ఆదేశాల మేరకు 61వ వార్డు వెంకన్నపాలెం గ్రామ ప్రజల నీటి సమస్యను పరిష్కార దిశగా బుధవారం పైప్ లైన్ నిర్మాణం కొరకు కార్పొరేటర్ కొణతాల సుధ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వార్డులో ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తెలిపాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ కనకరాజు, నాయకులు పిలకరామ్మోహన్‌రెడ్డి, దాడి సత్యనారాయణ, సీహెచ్ నూకరాజు, భూషఅప్పలరెడ్డి, సోను, పాండు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక రంగంలో విద్యార్థులకు అవగాహన అవసరం

**విశాఖపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



భావి పౌరులను తీర్చిదిద్దడంలో యూనియన్ బ్యాంక్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్ర ప్రశంసనీయమని ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద రెడ్డి అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం జోనల్ కార్యాలయ పరిధిలో బ్యాంకు నిర్వహించిన యూ-జీనియస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆర్థిక రంగంలో అనునిత్యము వస్తున్న మార్పుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ వడ్డాది కృష్ణమోహన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పొదుపుని ప్రోత్సహించడం ద్వారా పరోక్షంగా జాతి ఆర్థిక నిర్మాణానికి దోహదం చేసిన వారవుతారని ఈ ప్రయత్నంలో యూనియన్ బ్యాంకు కృషి అభినందనీయమని అన్నారు. యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, విశాఖపట్నం, ఫీల్డ్ జనరల్ మేనేజర్, కెయస్‌డి శివ వరప్రసాద్ మాట్లాడుతూ తమ జోన్ పరిధిలో 500 శాఖల ద్వారా సుమారు 67 వేల కోట్ల వ్యాపారాన్ని చేస్తున్నామని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ రకాలైన రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. గురుప్రణామ్ అనే ప్రత్యేక పథకం ద్వారా తక్కువ వడ్డీకే ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారికి రుణాలు అందజేస్తున్నామన్నారు. యూ జీనియస్ క్విజ్ ప్రోగ్రాంలో శ్రీకాకుళం, విశాఖపట్నం విజయనగరం, కాకినాడ రాజమండ్రికి చెందిన 123 పాఠశాలలకు చెందిన 492 విద్యార్థులు పాల్గొనగా విశాఖపట్నం స్థాయి విజేతగా అల్వార్ దాస్ స్కూల్, ఎమ్‌విపి కాలనీ స్కూలు వాళ్ళు నిలిచారు. నవంబర్‌లో ముంబైలో జరిగే పోటీలో ఈ విద్యార్థులు పాల్గొంటారని దేశవ్యాప్త పోటీల్లో ఫైనల్ విజేతలు నిర్ణయిస్తారని కార్యక్రమం కన్వీనర్ యూనియన్ బ్యాంక్ ఆఫీసర్ చీఫ్ మేనేజర్ సన్యాసి రాజా తెలియజేశారు. డిప్యూటీ జోనల్ హెడ్ గుణానంద్ గాంధీ విశాఖపట్నం రీజనల్ హెడ్, నటరాజ్, ఎల్ కే సుధాకర్, ఏజీఎం, బీబీ లంక ఏజీఎం నరేష్ కుమార్ ఏజీఎం ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఆఫీస్ సిబ్బంది, బ్రాంచీల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్

**పి.ఎం పాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

డా.టి.సుశీల, జాయింట్ డైరెక్టర్, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (కుటుంబ డాక్టర్ విధానం) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి విశాఖపట్నం జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గంభీరం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సందర్శించి వైద్యులు, ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలకు కుటుంబ డాక్టర్ విధానంలో వారి విధి విధానాలను తెలియచేశారు. దీనిలో భాగంగా కుసులువాడ, బోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను సందర్శించి వారితో పరికరాలు, మందులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. సిబ్బంది అందరిని కుటుంబ డాక్టర్ విధానం మీద ముందస్తుగా ఏ విధంగా విధులు నిర్వర్తించాలని తెలియచేశారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ గల పద్మనాభం, మద్ది, శివటం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లని సందర్శించి అక్కడ కావాల్సిన మందులు, పరికరాలు గురించి సిబ్బందితో చర్చించారు. బీటా టాం, టాం ద్వారా ప్రజలందరికీ కుటుంబ డాక్టర్ విధా నం గూర్చి తెలియచేయాలని సూచించారు. శశిభూషణ్, డి.పి.ఒ, ఎన్.హెచ్.ఎం, వైద్యులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**పీఎం పాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

కమీషనర్, వైద్య ఆరోగ్య శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాలను అనుసరించి అనకాపల్లి జిల్లాలో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో 5 మెడికల్ ఆఫీసర్స్ పోస్టులకు ఎం.బి.బి.ఎస్ విద్యార్హత, ఎం.సి.ఐ గుర్తింపు లేదా సమాన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగమునకు పారితోషకం నెలకి రూ.48,145 దీనికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించునని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు వారి విద్యార్హత ధృవ పత్రాలతో పాటు ఒక జత జెరాక్స్ కాపీతో ఈ నెల 22న సాయంత్రం 5గం.ల లోపు విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు.

## జీవో నెంబర్ 52ను రద్దు చేయాలి

**బోయవాల్మీకి, బెంతు ఒరియాను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు**
**రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వన్‌మెన్ కమిషన్‌ను వ్యతిరేకించాలి**
**-గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స డిమాండ్**

**పాడేరు, అక్టోబర్19, ప్రభాతవార్త**

బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వన్ మెన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌ని రాష్ట్ర ప్రభుత్వం నియమించి మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని జీవో నెంబర్ 52ను జారీ చేసిందని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోయవాల్మీకి, భేంతు ఒరియా ప్రజల సంస్కృతి సాంప్రదాయాల, ఆచార వ్యవహారాలు, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార్య ఆహారాలకు విరుద్ధ మన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం బోయవాల్మీకిని ఎస్టీ జాతిలో చేర్పించడానికి ఒన్మెన్ కమిషన్ నియమించి, నివేదికను అసెంబ్లీలో ఆమోదం నిమిత్తం చేసిన తీర్మానంపై గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. గిరిజనులు నిరసనకు తలొగ్గిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానంను ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయలేక పోయిందని గుర్తు చేశారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానంను వ్యతిరేకిస్తూ భారత రాష్ట్రపతికి గిరిజన సంఘం ఫిర్యాదు చేయడంతో నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వము తదుపరి చర్యలకు పూనుకొలేదన్నారు. బోయ వాల్మీకి, బెంతు ఒరియా స్థానిక గిరిజన తెగల భాషా సంస్కృతి ఆచార్య వ్యవహారాలు సంబంధం లేదని రాజకీయ ప్రయోజనం, అవకాశవద రాజకీయాలతో గిరిజన తెగలలో బోయ వాల్మీకి, బెంతు ఒరియను విలీనంకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడం దారుణమన్నారు. వన్‌మెన్ కమిషన్‌ను గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడ రిటైర్ ఐ.ఏ.ఎస్ అధికారి శర్మతో వన్‌మెన్ కమిషన్‌ను బెంతు ఒరియా కోసం నియమించడాన్ని సీతంపేట, పార్వతీపురం మన్యంలో గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారని అప్పలనర్స అన్నారు.

## పట్టణంలో ఆహార నాణ్యతా తనిఖీలు చేపట్టాలి

**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో చూసుకున్నట్లయితే సుమారు 7 రెస్టారెంట్లు, 5 భోజనం హోటళ్ళు, 5 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలకు సరఫరా చేసే అల్పాహార దుకాణాలైతే అనేకమున్నాయి. అయితే ప్రస్తుతం ఏ ఇంట్లో చూసినా సర్వ సాధారణంగా సమయాభావం వలనో లేదో ఉద్యోగ దృష్ట్యా ఖాళీ లేకనో హోటళ్ల మీదే అధిక మొత్తంలో ఆధారపడుతున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం 100కి 90శాతం ప్రజలు బయట హోటళ్లలోనే ఆహారాన్ని కొనుక్కుని తినడమనేది ప్రస్తుతం సర్వ సాధారణమైపోయినటువంటి విషయం. ఎవరు జీవించాలన్నా ఆహారం అత్యవసరం. ఆరోగ్యకర ఆహార భద్రత ప్రతి ఒక్కరి హక్కని తెలుసు. అసలు పట్టణ మున్సిపాలిటీలో 5 సంవత్సరాల క్రితం శానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌కే ఆహార నాణ్యతను పరిశీలించే అధికారులు ఉండేవి. ప్రస్తుతం వారికి ఆ అధికారులు లేవు. దీనితో జిల్లా అధికారి మాత్రమే తనిఖీ చేస్తుంటారు. హోటళ్లలో తయారు చేసే ఆహార పదార్థాలలో నాణ్యత లోపించిందని తెలిసినప్పటికీ ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. రెస్టారెంట్లు, మెస్‌లు, చిన్న చిన్న హోటళ్లు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై నియంత్రణ విధించేవారిని ఎలా చేరుకోవాలో తెలియడం లేదని పలువురు వాపో తున్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా హోటళ్లు, రెస్టారెంట్లు ఆహారం అందించని పక్షంలో ఫుడ్ అండ్ సేఫ్టీ స్టాండర్డ్స్‌ని తనిఖీ చేసేదెవరు. ఏదైనా రెస్టారంట్‌కు వెళ్ళినప్పుడు లేదా ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు కానీ వారు తగిన నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదనిపిస్తే, వినియోగదారులెవరికి ఫిర్యాదు చేయాలి? అనే సందేహం పట్టణ ప్రజల్లో మీమాంసగా ఉంది. సాధారణంగా చూసుకున్నట్లయితే ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు ఒక్క రూపాయి లేదా 2 రూపాయలు పెంచిన వెంటనే అడ్డు అదుపు లేకుండా హోటళ్లలో విక్రయించే ఆహార పదార్థాలు ధరలు కూడా ఒక్కసారిగా రూ.5ల పై చిలుకే అమాంతం పెంచేస్తుంటారు. అయితే దానికి తగ్గా నాణ్యతనైతే పాటించడం లేదని దీనిపై జిల్లాలో సంబంధిత అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లని తనిఖీ చేసి వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, అలాగే ఆహార పదార్థాలు విక్రయించే యజమానులు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కాంటాక్ట్ నెంబర్లను దుకాణాలలో కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భర్త కనబడటం లేదనీ భార్య ఫిర్యాదు

**తగరపువలస,అక్టోబర్18ప్రభాతవార్త**

తన భర్త గత 15 రోజుల నుండి కన్పించడం లేదనీ ఆయన భార్య కదిరి యశోద ఫిర్యాదు ఇచ్చినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి తోటవీధికి చెందిన కదిరి వాసు (36)ఈనెల 13 న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో స్కూటీపై తోటవీధి వైపు వెళుతుండగా వాళ్ళ బంధువులు డబ్బులు బాకీ విషయంలో వాసుని కొట్టారు. దాంతో ఆ విషయం తన భార్యకు చెప్పడంతో వేరేవారికి చెప్పినచ్చుజెపుతామనీ ఆమె చెప్పింది. అయితే మరుసటి రోజు ఉదయం 5గంటలకు ఆమె చూసేసరికి వాసు అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. దాంతోచుట్టుపక్కల బంధువులు ఇళ్ళల్లో ఎంత వెతికిన కనబడలేదు. దాంతో ఈనెల 17న యశోద భీమిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్లక్ష్యం నీడలో జగనన్న గోరుముద్ద పథకం

**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం ఎంత నిర్లక్ష్యంగా జరుగుతుందో, దీనిని అధికారులు గానీ అక్కడ పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని ఎవరు పట్టించుకునే స్థితిలో లేరు. యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు తయారు చేస్తున్న ఆహారంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి కానీ ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని ఎవరు పట్టించుకోకపోవడంతో జగనన్న గోరుముద్ద నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో 40 మంది పిల్లలకు గాను రెండు క్యారెట్లు రెండు ఉల్లిపాయలు కొద్దిగా పది పచ్చిమిరపకాయలతో ఆహారం తయారు చేస్తున్నారు. ఇది ఎంత దారుణమైన పరిస్థితితో, పచ్చి మిరపకాయలు పాడైపోయి ఉన్నాయని దీనిపై అక్కడ ఉన్న నిర్వాహకులను సంప్రదించగా వారి దగ్గర నుంచి సరైన సమాధానం లభించలేదని అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయుడు ట్రైనింగ్‌లో ఉండగా స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలికి మధ్యాహ్నం మెనూ కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నారని ఉపాధ్యాయులు ఒక మెనూ చెప్పగా జగనన్న గోరుముద్ద నిర్వాహకులు ఒక మెనూ చెబుతున్నారని ఇక్కడ పాఠశాలలో అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని నిర్వాహకులు గాని అధికారులు గానీ ఎవరూ పట్టించుకోవడంతో ఎవరికి నచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారని స్థానికులు, తల్లిదండ్రులు వాపోతున్నారు.

## నేటి నుండి అనంతుని పవిత్రోత్సవాలు ప్రారంభం

**పద్మనాభం అక్టోబర్ 19ప్రభాతవార్త**



పవిత్ర గోస్తనీ నది తీరాన వెలసిన అనంత పద్మనాభ స్వామి పవిత్రోత్సవాలు శుక్రవారం నుండి మూడు రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా తమిళనాడులో శ్రీరంగ క్షేత్రం నుంచి రప్పించిన పట్టు పవిత్రముల సమర్పణ వంటి విశేష కార్యక్రమంలో అర్చక స్వాములు పండితులచే ప్రత్యేక హోమాలు నిర్వహించబడునని అలాగే శుక్రవారం సాయంత్రం పుట్ట బంగారం కార్యక్రమం నిర్వహించబడునని 23వ తారీఖున స్వామి వారికి శాంతి కల్యాణ మహోత్సవము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మనాభం పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల హాజరై స్వామివారి ఉత్సవాలను తిలకించి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## నీటి సమస్యకు పరిష్కారం

**ఆనందపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండలంలోని వేములవలస పంచాయితీ వైఎస్సార్ కాలనీ కుటుంబాలకు ఎట్టకేలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యింది. వాటర్ ట్యాంక్ నుండి కుళాయిలకు నీరు రాక గత వారం రోజులుగా నరకయాతన పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి పాత మోటర్‌ను మార్చి కొత్త మోటార్‌ను అనుసంధానం చేయించారు. దీంతో కాలనీవాసులు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అతని వెంట ఉన్న ఎలక్ట్రీషియన్ ఎర్రాజి స్వామి నాయుడును కూడా అభినందించారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణాలు

**మాడుగుల, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్య వైశ్యులకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను బుధవారం చోడవరం వాసవి క్లబ్ ద్వారా ఐదుగురు చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ పథకం కింద ఐదుగురు సభ్యులకు చెక్కులను బుధవారం చోడవరం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శ్రీనాథ శ్రీను చేతుల మీదు గా అందజేశారు. ఈ మొత్తాన్ని సద్వినపరుచుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని సభ్యులకు సూచించారు. జిల్లా వైస్ గవర్నర్ శ్రీనాథ్ మధు, రీజనల్ చైర్మన్ బలబద్రుని రాజేష్, చోడవరం క్లబ్ పూర్వపు అధ్యక్షులు పసుమర్తి హరిబాబు, జిల్లా ఇన్‌చార్జ్ పసుమర్తి లక్ష్మణరావు, క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సతీష్, సెక్రటరీ పసుమర్తి అశోక్, ట్రెజరర్ బోగవెల్లి గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మంచినీటి కొళాయిలు

**ఆనందపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని మామిడి గ్రామపంచాయితీ పరిధిలో ఎన్‌జిఆర్ పురం ఎస్టి కాలనీలో 4 లక్షలు పంచాయితీ నిధులతో ఏర్పాటుచేసిన ఇంటింటికీ కుళాయిలను పంచాయితీ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి) ప్రారంభించారు. కాలనీలో మంచినీటి బోరు, ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి పైపులైన్లు ద్వారా మంచినీటి అందిస్తున్నామన్నారు. కోళాయిలు ఏర్పాటుతో సుమారు 50 కుటుంబాలకు మంచినీటి అందిస్తున్నామన్నారు. మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో క్లీన్ ఇండియా 2.0

**ఆనందపురం 19 అక్టోబర్ ప్రభాతవార్త**



మండలంలోని సొంత్యాం వద్ద గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో క్లీన్ ఇండియా 2.0 కార్యక్రమం చేపట్టారు. భారత ప్రభుత్వం క్లీన్ ఇండియా 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపక బృం దం కళాశాల లోపల పరిసరాల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మురుగు దాస్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ అందరి ఆశయం అని, ప్రతి విద్యార్థి బాధ్యతగా స్వచ్ఛ భారత్‌లో పాల్గొవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండి సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ హారి కృష్ణ, డీన్ డాక్టర్. శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని సత్కరించిన బిజెపి నాయకురాలు

**మాడుగుల అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు బుధవారం మాడుగుల పంచాయతీలో రెండో రోజు గడపగడపలో పర్యటించారు. దానిలో భాగంగా రావి చెట్టు జంక్షన్ వద్ద గడప కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు మండల సంతోష్ సుబ్బలక్ష్మి, వాసు ఇంటి వద్దకు వచ్చేసరికి వారు ఉప ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి అభినందించారు. ముఖ్యంగా రావిచెట్టు జంక్షన్ వద్ద గల పురాతన పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాడుగుల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.

## మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు

**కొలువు దీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం -హాజరైన ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ**

**చోడవరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్‌గా యేడువాక వెంకట సత్యారావు, ఉపాధ్యక్షులుగా రాజాన నర్సింహులు డైరెక్టర్లతో వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రనాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల రైతులకు సహాయ సహకారాలు అందించాలని, ఆర్బీకేల ద్వారా రైతులకు అందుతున్న విత్తనాలు ఎరువులు ఎలా అందుతున్నాయో తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, కొత్త పాలకవర్గం ద్వారా రైతులకు మరింత సేవలు అందించడమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియచేయడానికి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యేడువాక సత్యారావు ఉదాహరణ అన్నారు. బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తు రైతులకు మరింత సేవలు అందించాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యేడువాక సత్యారావు ప్రమాణస్వీకారం చేయడానికి తన గ్రామం గోవాడ నుండి మోటార్ సైకిళ్ళు, కార్లు, ఆటోలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అనేక మంది వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏడువాక సత్యారావుని పెద్ద ఎత్తున సత్కరించారు. అలాగే ఎంపి, ఎంఎల్ఏలను కూడా ఘనంగా సత్కరించారు. సత్యారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు.

## గోడిచెర్ల వద్ద ఘోర ప్రమాదం

**కుమార్తె మృతి తండ్రికి తీవ్రగాయాలు -విషాదంలో జానకాయపేట**

**నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని గోడిచెర్ల వద్ద బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. జానకయ్య పేటకు చెందిన కురందాసు నాగలక్ష్మి 37సం.లు ఈమెకు ఆరోగ్యం బాలేదని తండ్రి కుండ్ల వెంకటేశ్వరరావు కాకినాడ జిల్లా తుని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. తన బైక్‌పై కుమార్తె నాగలక్ష్మి తీసుకెళ్తుండగా గుడిచర్ల వద్దకు వచ్చేసరికి తుని వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టింది. ఆ సమయంలో వెనుక ఉన్న నాగలక్ష్మి పడిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నాగలక్ష్మి మృతిచెందగా తండ్రి వెంకటేశ్వరరావుకు తీవ్రంగా గాయపడ్డాడు. కుమార్తె ఆరోగ్యం బాలేదని తీసుకెళ్తుంటే ఈ విధంగా చూస్తానని అనుకోలేదని మృతదేహం మీద పడి భోరున విలపించాడు. నాగలక్ష్మి జానకిరావుపేట వార్డు సభ్యురాలు గా ఉన్నారు. సంఘ టన విషయం తెలిసిన వెంటనే ఎస్సై శిరీష హైవే సిబ్బంది చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా నాగలక్ష్మి చనిపోయిన విషయం తెలుసుకున్న జాన కయ్యపేట గ్రామం విషాదం అలముకుంది. తండ్రిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. గాయ పడిన తండ్రిని తుని ఆసుపత్రికి తరలించారు.

## పర్యవేక్షణ ఉండాలి : ఎండిఓ

**నక్కపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని అన్ని అభివృద్ధి పనులకు సంబంధించి నిరంతర పర్యవేక్షణ ఉండా లని ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు సూచించారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా అమలవుతున్న పథకాల విషయమై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్దిదారులకు పథకాలు అందే విధంగా కృషి చేయడంతో పాటు ప్రతి ఒక్క పథకం సకాలంలో పూర్తి కావాలని నిర్మాణాలు కూడా పూర్తి చేయాలని అవన్నీ పూర్తి కావాలంటే మండల అధికారులందరూ ఒక టీం వర్క్‌గా ముందుకు సాగాలని కోరారు. ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ హౌసింగ్ ఏఈ రామకృష్ణ ఉన్నారు.

## మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతాల్లో తప్పని తెప్పలపై ప్రయాణం

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులకు తెప్పలపై ప్రయాణం తప్పడం లేదు. ఏ చిన్న అవసరం వచ్చినా తెప్పదాటి వెళ్లాల్సిందే. జోలాపుట్టు జలపాతం ఉగ్రరూపం దాల్చింది. పలు గ్రామాలు చుట్టూ నీరుచేరడంతో దీవిని తలపిస్తోంది. గొడుగులపుట్టు గొడ్డిపుట్టు పడాలపుట్టు కుమర్తిపుట్టు గ్రామాల నుంచి తెప్పలపై రాకపోకలు సాగిస్తున్నారు. వీరు పండించిన దినుసులు అమ్మాలన్నా నిత్యావసర వస్తువులు కొనాలన్నా ముంచంగిపుట్టు వారపు సంతకు వెళ్లి తీరాల్సిందే. సుజనపేట నుంచి తారు రోడ్డు ఉన్న వారపు సంతకు 20 కి.మీ ప్రయాణించాలి. ప్రమాదం అని తెలిసినా తెప్పలపైన అయితే తక్కువ సమయంలో చేరుకోవచ్చునని గిరిజనులు తక్కువ సమయంలో చేరుకోవచ్చునని భావిస్తున్నారు. కుమ్మరిపుట్టు వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

## వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గాల

**సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్ల నియామకం**

**విశాఖపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసింది. విశాఖపట్నం జిల్లా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా భాగం స్వాతి సుధాకర్‌ను నియామకం చేయగా, కో-కన్వీనర్లగా బాలకృష్ణ చైతన్య, కోరాడ అప్పలస్వామి, శిరపు వంశీరెడ్డి, శంకరరావులను నియామకం చేశారు. విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా గరికిన వెంకట్, కో-కన్వీనర్లగా బండారు భవాని శంకర్, విష్ణు వర్ధన్, కిలాని రాంప్రసాద్, గరికిన రాధాకృష్ణలను, విశాఖ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్‌గా జల్లి రాజశేఖర్, కో-కన్వీనర్లగా నెల్లి వంశీ, నమ్మి భరత్, సిరిపురపు అన్నమాని, సారిపల్లి సంతోష్ కుమార్‌లను నియామకం చేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్‌గా గర్భాపు అనిల్ శర్మ, కో-కన్వీనర్లగా షేక్ అబ్దుల్ ఖాదర్, బెందుర్తి డానియల్ ఫిన్నే, కుంచం శివకుమార్, ఎల్లపు మహి వైఎస్సార్, విశాఖ పశ్చిమ నియోజవకర్గం కన్వీనర్‌గా మడక శ్రీనివాస్, కో-కన్వీనర్లగా గుడల బాబూరావు, నాగిరెడ్డి కిరణ్‌రెడ్డి, తంతిటి సంపత్‌కుమార్, రాపేటి రాంప్రసాద్, గాజువాక నియోజకవర్గం కన్వీనర్‌గా రెయ్యి జగదీష్‌రెడ్డి, కో-కన్వీనర్లగా మదల మణికంఠ, షాహిద్ హుస్సేన్ షేక్, మోహన్ వైజాగ్, ప్రసాద్ కల్లూరిలను నియామకం చేస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటనను విడుదల చేసింది.

## మెడికల్ కళశాల సమీపంలోనే జగనన్న స్మార్ట్ విలేజ్ -చర్యలు చేపట్టిన అధికారులు

**మాకవరపాలెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని బీమబోయినపాలె ం రెవిన్యూ పరిదిలోని జగనన్న స్మార్ట్ విలేజ్ నిర్మాణానికి అధికార యంత్రాంగానికి చర్యలు చేపట్టారు. ఈమేరకు బుదవారం నర్సీపట్నం అర్‌డిఓ భవానీ ప్రసాద్ తహశీల్దార్ ప్రసాద్‌రావుతో కలిసి స్థల పరిశీలన చేసారు. మెడికల్ కళాశాల సేకరించిన భూములకు అనుకొని ఉన్న 38ఎకారాల డి.పట్టా భూములను తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. దీనికి సంబందించి సర్వే సిబ్బందితో అర్‌డిఓ ఈభూములను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్‌రావు మండల సర్వేయర్ విఆర్‌ఓ సాంబశివరావు తదితరులు పాల్గోన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలో శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సుడిగాలిపర్యటన నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి ఈదుపురంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. బాలకృష్ణాపురంలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపి ల్యాడ్ నిధులతో కేశుపురం, సన్యాసిపుట్టుగలో సామాజిక భవన నిర్మాణానికి, తిప్పన పుట్టుగలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంతోటూరులో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. మశాఖపురంలో సామాజిక భవన నిర్మాణానికి మున్సి పాలిటీ రత్తకన్నలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. లొద్దపుట్టిలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, సాడి సహదేవరెడ్డి, మేరుగు నారాయణ, సుభాష్‌రౌళో, ఆశి లీలారాణి, నందికి జాని తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ ఏరియా ఆసుపత్రిలో క్లీన్ ఇండియా

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్లీన్ ఇండియా కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం 1. 2 యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి.జనార్దననాయుడు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొండ ఏరియా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుంచేందుకు విద్యార్థినీ విద్యార్థులు తమ వంతు కృషిచేశారు. నిత్యం పరిశుభ్రంగా వుంటే వ్యాధుల బారిన పడే అవకాశముండదని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ రవీంద్రకుమార్, నర్సింగ్ సూపరింటిండెంట్ సోఫియా తమ సిబ్బందితో విద్యార్థినీ విద్యార్థులతో కలసి ఏరియా ఆసుపత్రిని పరిశుభ్రంగా వుంచేందుకు సహకరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు బి.రాజు, బి.ప్రభాకరరావు, కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, ఎన్.శంకర్‌బాబు అధ్యాపకలు, ఇతర సిబ్బంది, ఏరియా ఆసుప త్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బూత్‌లెవెల్ అధికారులను వెంటనే నియమించాలని పాలకొండ టిడిపి నియోజవకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ అధికారులను కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో తమ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి పార్టీ జయకేతనం ఎగురవేయాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్‌ను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కార్యకర్తలను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, మాజీ ఎఎంసి ఛైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మాజీ ఆసుపత్రి అభివృద్ధి సంఘ ఛైర్మన్ వెన్నపు శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు జాడ శ్రీధర్, సిరిపురపు జగదీష్, మాచర్ల నందీశ్వరరావు, యామక అప్పలనాయుడు, కోట సంగం నాయుడు, వాకముడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళాపురంలో వైద్యశిబిరం

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ మండలం పెదమంగళాపురం గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో, నాయకులు కూరంగి నాగేశ్వరరావు సమక్షంలో ఉచిత వైద్యశిబిరం బుధవారం జరిగింది. గ్రామ జనసేన నాయకులు జల్లు సోంబాబు వైద్యశిబిరం ఏర్పాటు చేయగా దాదాపు 150 మంది రోగులు ఈ వైద్యశిబిరంలో పాల్గొన్నారు. షుగర్, బిపి, గుండెకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు వున్నా, దీర్ఘకాలిక సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని, వారికి జనసేన పార్టీ అండగా వుండి తగిన వైద్యసౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాలకొండ మండలం జనసేన నాయకులు పాల్గొన్నారు.

## లుంబూరు గృహనిర్మాణాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

పాలకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలోని లుంబూరుకు సమీపంలో నిర్మాణాలు జరుగుతున్న గృహనిర్మాణాలను పాలకొండ సబ్‌కలెక్టర్ నూర్ కొమర్ బుధవారం పరిశీలించారు. నిరుపేదలకు అందిస్తున్న జగనన్న గృహనిర్మాణ పథకాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే లుంబూరు లేఅవుట్లలో మౌళిక సదుపాయాలు, రహదారులపై గృహనిర్మాణ అధికారులతో కాసేపు మాట్లాడారు. వర్షాకాలం కావడంతో రహదారులు లేకపోవడం గమనించిన ఆయన ముందుగా ఈ నిర్మాణాల్లో రహదారి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇంటర్నెరోడ్లను ఏర్పాటు చేస్తే లబ్దిదారులు నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్ సిమెంట్, ఇటుక, ఇనుము వంటివి రవాణా చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఇఇ రమేష్‌కు తెలిపారు. అలాగే విద్యుత్, నీటి సౌకర్యంపై ఆరా తీశారు. జగనన్న కాలనీలో పలు లోటుపాట్లు ఉన్నాయని నివారించే చర్యలు చేపట్టాలని పలు సూచనలు అందించారు. లేఅవుట్‌లో డ్రైనీజీ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని, ప్రతి ఒక్క నిరుపేదకు సొంతింటి కళ నెరవేరేలా చర్యలు తీసుకోవాలని సబ్‌కల్టెర్ కొమర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనంలో ఆయనతో పాటు తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, హౌసింగ్ ఎఇ మాధవరావు, పాలకొండ సచివాలయాలకు సంబంధించి ఇంజనీర్లు స్వాతి, బంగ్రరాజు, శార్వాణి, రవళి, రవి, మున్సిపల్ ఇంజనీర్లు దేవిప్రసాద్, కృష్ణ తేజ తదితర సిబ్బంది ఉన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

సీతంపేట,అక్టోబర్ 19 ప్రభాతవార్తః



పట్టభద్రులు అందరూ ఓటును నమోదు చేసుకోవాలని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు.బుధవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పాలకొండ నియోజకవర్గ పరిధిలోని డిజిటల్ అసిస్టెంట్లు,బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు 2019 అక్టోబర్ 30నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారందరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది అందరూ అర్హులైన వారు ఓటు నమోదు చేసుకొనేలా అవగాహన కల్పించాలని సూచించారు.నవంబర్ 7వ తేదీలోగా అందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు.ప్రతీ మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసామని,ఆయా కేంద్రాలకు వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.గతంలో నమోదు చేసుకున్న ఓటరు లిస్ట్ పూర్తిగా రద్దు అయ్యిందని,పట్టభద్రులు అందరూ కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిజిటల్ అసిస్టెంట్‌లు,విఆర్ఓలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌కు సిరిపురం విద్యార్థులు ఎంపిక

సంతకవిటి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటరావు తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అండర్ 14 విభాగంలో 100 మీటర్లు పరుగు పందెం, 600 మీటర్ల పరుగు పందెంను బీర సోనియా, షాట్‌పుట్ త్రోకు అండర్ 16 విభాగంలో పాలవలస రాజ్‌కుమార్, 100 మీటర్లు, 300 మీటర్లు పరుగుపందెంకు పాండ్రంగి శ్రీలత 300 మీటర్లు పరుగుపందెం, 800 మీటర్లు పరుగు పందెంనకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఆదినారాయణ, వెంకటరావు, వసంతలక్ష్మి, శ్రీనివాసరావు, అప్పలరాజు, శ్రీనివాసం, రంగమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ కర్రి రాజేష్ తదితరులు అభినందించారు.

## ప్రాంతీయ పౌర నౌకాయాన భద్రతను మెరుగుపర్చడానికి ఆస్ట్రేలియా చర్యలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రాంతీయ పౌర నౌకాయాన భద్రతను మెరుగు పర్చడానికి ఆస్ట్రేలియా నౌకాయానం చర్యలు తీసుకుంటుందని ఆ దేశ నేవీ అధికారులు తెలిపారు. కమాండర్ మారిటైమ్ బోర్డర్ కమాండ్ /కమాండర్ జాయింట్ ఏజెన్సీ టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్ సావరిన్ బోర్డర్స్, ఆర్ఎఎన్ రియర్ అడ్మిరల్, జస్టిన్ జోన్స్ సిఎస్‌ఈ భారతదేశంలో పర్యటిస్తున్న వేళ వారు నగరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌర నౌకాయాన భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా యొక్క నిబద్ధతను మరోమారు పునరుద్ఘాటించారు. అక్టోబర్14న రియర్ అడ్మిరల్ జోన్స్, ఢిల్లీలో జరగనున్న హెడ్స్ ఆఫ్ ఆసియన్ కోస్ట్ గార్డ్ ఏజెన్సీస్ మీటింగ్‌లో పాల్గొన్నారన్నారు. అలాగే పౌర నౌకాయన భద్రతకు సంబంధించి ప్రాంతీయ భాగస్వాములతోకలిసి పని చేయనున్నారన్నారు. ఆస్ట్రేలియా యొక్క వ్యూహాత్మక భాగస్వాములతో సమావేశం ద్వారా ఆ తరహా భాగస్వామ్యాల శక్తిని వెల్లడించడంతో పాటుగా ప్రస్తుత చర్యలు మరియు సమాచార మార్పిడి సామర్థ్యం గురించి వెల్లడించారు.

## మూడు నెలలకే ఊడుతున్న రోడ్డు

ఆమదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలో ఒకటవ వార్డు పరిధిలో గల పార్వతీశంపేట ఆర్అండ్‌బి రోడ్డు మూడు నెలలకే పెచ్చులూడుతుంది. 1.5 కిలోమీటర్ల పరిధిలో నిర్మించిన రహదారి అధ్వాన్నంగా మారింది. రోడ్డు మొత్తం గోతులు మయంగా మారి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి మరమ్మతు పనులు ఆగస్టు నెలలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం తనయుడు తమ్మినేని చిరంజీవినాగ్ వివాహం సందర్భంగా పట్టణానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావడంతో ఈ రహదారి పనులు వేగవంతంగా నిర్వహించారు. హుటాహుటిన పనులు నిర్వహించడం వలన ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన రహదారి అంతా గోతులమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారి పనులను పర్యవేక్షించాల్సిన ఆర్అండ్‌బి జెఇ అందుబాటులో లేకపోవడం వలన ఈ పనులు అస్తవ్యస్తంగా జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్అండ్‌బి నుంచి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ రహదారి పనులు నాణ్యత లేకపోవడంతో వర్షాలకు కొట్టుకుపోతున్నాయి. రోడ్డు నిర్మించే సమయంలో జెఈ పర్యవేక్షణ లేకపోవడం, రాత్రి వేళ వర్షాలు పడుతున్న సమయంలో ఇష్టారాజ్యంగా రహదారి పనులు చేయడం వలన ఈ దుస్థితి దాపురించిందని పలువురు ప్రయాణీకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం రాత్రి వేళ చేయడం వలన పనులు నాణ్యత లేవని ప్రయాణీకులు కూడా మండి పడుతున్నారు. ఆర్అండ్‌బి శాఖ, కాంట్రాక్టర్ సమన్వయ లోపం వలన ఇలాంటి రహదారులు నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

## అంగన్వాడీ పోస్టు అమ్మేసారని వార్డు సభ్యుడు రాజీనామా

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తన వార్డు పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్త పోస్టు అమ్మేసారని సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు రెయ్యి ఆనందరావు బుధవారం తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ ఉమాసుందరికి, పంచాయతీ కార్యదర్శి ఢిల్లేశ్వరరావుకు అందజేశారు. సంతబొమ్మాళి పంచయతీ పరిధిలోని నగిరిపెంటలో ఇటీవల అంగన్వాడీ కార్యకర్త పోస్టు మంజూరుకాగా అప్పటి నుంచి అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆ పోస్టు ఇవ్వాలని నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను కోరానని అన్నారు. అలాగే ఇటీవల గడప గడపకు దువ్వాడ నగిరిపెంట గ్రామం వచ్చినప్పుడు కూడా తాను దగ్గరుండి ఇక్కడి వీరు నిజమైన కార్యకర్తలు అని కూడా చెప్పానని మండల స్థాయి నాయకులు వరకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే ఆఖరి నిమిషంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వ్యక్తికి కాకుండా స్థానిక నాయకులు టీడీపీ వ్యక్తికితో తెర వెనుక ఒప్పందం కుదుర్చుకుని ఆ పోస్టు ఇవ్వడంపై మనస్థాపం చెంది రాజీనామా చేశానన్నారు.

## ఎమ్మెల్యే కళావతిని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి శాంతకుమారి దొరమాసి ఇటీవల మృతి చెందారన్న విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఎమ్మెల్సీలు పాలవలస విక్రాంత్, వరుదు కళ్యాణి, రాజాం, బొబ్బిలి ఎమ్మెల్యే కంబాల జోగులు, శంబంగి వెంకట చిన్నప్పలనాయుడులు బుధవారం మండలంలోని వండువ గ్రామం చేరుకుని కళావతిని పరామర్శించారు. మృతికి గల కరణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శాంతమ్మ దొరమాసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమెకు మనోధైర్యాన్ని కల్పించారు. వీరితో పాటు ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, వైకాపా సీనియర్ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మిడితాన కళ్యాణి, సీనియర్ నాయకులు నీలాం సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

## స్పందన ఫిర్యాదుపై దేవదాయశాఖశాఖ అధికారిణి విచారణ

వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వీరఘట్టం మేజర్‌పంచాయతీలోని శ్రీరమా సహిత సత్యన్నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో అక్రమ కట్టడాలు చేపట్టారని ఇటీవల ఆలయ అర్చకుడు ఎస్.సతీష్‌శర్మ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై దేవాదాయశాఖ అధికారిణి కె.ఎల్.సుధారాణి బుధవారం ఆలయ ప్రాంగణంలో విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణకు ఫిర్యాదుదారుడైన అర్చకుడు సతీష్‌శర్మ గైర్హాజరయ్యారు. ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు రాలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందని సుధారాణి అన్నారు. ఈ ఆలయ ప్రాంగణంలో డి.శంకర్ జయదేవ్ అనే వ్యక్తి అక్రమ కట్టడం చేపట్టారని ఫిర్యాదులో ఉండడంతో సదరు వ్యక్తిని పిలిపించి మాట్లాడారు. ఇక్కడ గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప సన్నిధానం ఉందని, అప్పటిలో స్థల దాతల అనుమతితోనే ఇక్కడ రేకుల షెడ్ నిర్మించామని, అప్పటి నుంచి ఈ షెడ్‌లోనే ప్రతిఏటా మాలధారణ చేస్తున్నామని, ఇటీవల రేకుల షెడ్ శిధిలం కావడంతో పక్కా బిల్డింగ్ నిర్మించామని శంకర్ జయదేవ్‌తోపాటు ఈ విచారణకు వందల సంఖ్యలో హాజరైన అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు తెలిపారన్నారు. దీంతో ఆలయ స్థలదాతలను కూడా పలిపించి విచారణ చేయగా ఈ గుడికి 1.45 ఎకరాల భూమిని తాము అప్పట్లో ఇచ్చామని ఇక్కడ అయ్యప్పస్వామి సన్నిధానం నిర్మించేందుకు వారికి ఎటువంటి అభ్యంతరం లేదని స్థలదాత పేర్కొన్నారన్నారు. ఈ విచారణ నివేదికను జిల్లాకలెక్టర్ నిషాంత్ కుమార్‌కు సమర్పించి తదుపరి చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.

## సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ట్రైనింగ్ ఐఏఎస్ బృందం విస్తృత పర్యటన

మెళియాపుట్టి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉల్లసపేట గ్రామం దగ్గర ఉద్దానం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి మరియు ట్రైనింగ్ ఐఎఎస్‌లు సందర్శించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. మండలంలోని వివిధ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరు వు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను వేగవంగా పూర్తి చేయాలని సం బంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం సూచించిన పనులను అలసత్వం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కీలకమైన దశ ఇంటర్మీడియెట్

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు కీలకమైన దశ ఇంటర్మీడియెట్ అని మండలంలోని మంచాలపేట గ్రామం దగ్గరలో ఉన్న ఆదిత్య ప్రైవేట్ జూనియర్ కళాశాల డైరెక్టర్ కల్లి బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో ప్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దశలోనే అత్యంత శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో అధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ మేరకు ఎంపిసి గ్రూపులో జామి మౌనిక వెయ్యి మార్కులకు గాను 975 మార్కులు సాధించింది. అలాగే కల్లేపల్లి గార్గేయ గ్రహణ్‌కుమార్ 970మార్కులు సాధించాడు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో బొద్దాన ఊపేంద్ర వెయ్యిమార్కులకు గాను 974 మార్కులు సాధించగా కొర్రాయి రజని 971 మార్కులు సాధించి కళాశాలకు టాపర్లుగా నిలిచారు. వీరంతా ఉన్నత విద్యల్లో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మరమ్మతు నిధులు మంజూరు చేయాలి

మందస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మందస మండలంలో లోహరిబంద పంచాయతీ దున్నవూరు పంచాయతీ పరిధిలో ఉన్న సుమారు 14 గ్రామాలను కలుపుతూ సోంపేట మండలం రాణిగాం నుంచి ఎర్రముక్కాం వరకు సుమారు 8 గ్రామాలకు ఉపయోగంలో ఉన్న ఈ రోడ్డు ప్రతి వంద మీటర్లకి గుంతలుగా మారియున్నది. సుమారు 24 గ్రామాలకు నిత్యావసరంగా ఉన్న ఈ రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని నాలుగు పంచాయతీల సర్పంచ్‌లు శేషగిరి, కృష్ణారావు, ఈశ్వరి, తాళ్లభద్ర ఎంపీటీసీ సరోజిని కోరారు. ఈ రోడ్డు మరమ్మతులు జరిగితే విద్యార్థులు కళాశాలలకు అవలీలగా వెళ్లగలరని యువకులు కోరారు.

## రైతులకు అవగాహన సదస్సు

మందస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మందస మండలం చాపరాయి పంచాయతీ కొండలోగాం గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఆమదాలవలస నుంచి డాక్టర్ హరికుమార్, డాక్టర్ అనూష, స్థానిక హార్టికల్చర్ ఆఫీసర్ శంకర్‌దాసు రైతులకు జీడి, కొబ్బరిచెట్లుకు పురుగుల మందులను ఎలా వాడాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పంటలను ఎలా పండించాలో, ఎలా కాపాడుకోవాలో నేర్చుకున్నారు. స్థానిక జెడ్పీటిసి చంద్రమ్మతో పాటు సర్పంచ్ సుధాకర్, గ్రామ అగ్రికల్చర్ శ్రీరాములు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణవేణికి రూ.10 వేలు ఆర్థికసహాయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన రొక్కం కృష్ణవేణి అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఆమె నివాసానికి వెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరానీ టీషాపు అప్పలరాజు, గంగులు, తదితరులు ఉన్నారు.





## సిరుసువాడలో సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం

కొత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని సిరుసువాడ గ్రామంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు సవర సావిత్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ సిబ్బందితో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో ఇంత వరకు జరిగిన అభివృద్ధి గురించి సమీక్ష చేపట్టారు. ప్రధానంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అమలు గురించి చర్చించి గ్రామస్తుల నుంచి వారి అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలను పలువురు గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయుటకు అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. వీరితో పాటు సచివాలయ సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఎంపిపి సవర సావిత్రమ్మ, ఎంపిడిఓ బి.చిన్నమ్మడు, వైస్ ఎంపిపి ఎల్.తులసీ వరప్రసాదరావు, సర్పంచ్ పోలినాయుడు, ఎంపిటిసి అజయ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగిరి కటకంలో ఉచిత పశు వైద్యశిబిరం

జలుమూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని నగిరికటకం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంను అచ్యుతాపురం పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడి లోకనాథం కొన్ని పశువులను తనిఖీలు చేసి పశువుల యజమానులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు సూచనలు, మందులు వాడితే ఆ వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. సుమారు 60 పశువులు చూలు తనిఖీలు నిర్వహించినట్లు పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.రాజారావు, విఎఎస్ అల్లాడ నారాయణమూర్తి, మొబైల్ వెహికల్ వైద్యాధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తుంగాం సచివాలయాన్ని ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చిన్న తుంగాం సచివాలయాన్ని ఎంపీడీఓ ఉమాసుందరి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రికార్డులు పరిశీలించారు. అలాగే ఒకొక్క శాఖకి సంబంధించి సమీక్ష చేసి జాబ్ చార్ట్ అమలుపై సూచనలు ఇచ్చారు. ప్రతి రోజూ విధిగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని, స్పందన ప్రాముఖ్యత వివరించారు. సంక్షేమ పథకాలు, ఆయుస్మాన్ భారత్, జగనన్న కాలనీ ఇళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లైబ్రరీ, బల్క్ మిల్క్ సెంటర్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, విజయకుమార్, కెబిఎస్ రామదాసు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెళియాపుట్టి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డిశాంతి అన్నారు. సిరియాఖండి సచివాలయం పరిధిలో గల ముకుందపురం, రంగంవీధి, ముకుందపురం, సిరియాకండి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆమె నిర్వహిచారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు విపులంగా వివరిస్తూ ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. అంతే గాకుండా ప్రజలు పడుతున్న కష్టాలను నేరుగా చూడడానికి ముఖ్యమంత్రి జగనన్న తమ వద్దకు పంపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీపీ ఈశ్వరమ్మ, ఉదయ్, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108లో తల్లిబిడ్డలు క్షేమం

వంగర, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యంజిల్లా గరుగుబిల్లి మండలంలోని శివ్వం గ్రామానికి చెందిన రెట్టంగి కరుణకి మంగళవారం అర్ధరాత్రి రెండవ కాన్పు పురిటి నొప్పులురావడంతో ఆశ కార్యకర్త 108కి సమాచారం అందించడంతో ఆ సమయానికి గరుగుబిల్లి 108 అందుబాటులో లేకపోవడం వలన వంగర 108 అంబులెన్స్‌కు సమాచారం అందడంతో సిబ్బంది ఈఎంటి జగదీష్, పైలెట్ సంతోష్‌లు హుటాహుటిన స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని ఆ తల్లి పరిస్థితి తెలుసుకుని దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి తరలిస్తున్న సమయంలో అప్పటికే నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే డెలివరీ చేయడంతో మార్గమధ్యంలో కరుణ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ పుట్టడంతోనే ప్రేగుతాడు మెడలో వేసుకుని జన్మించడం, బిడ్డలో కదలికలు తక్కువగా ఉన్నాయని తెలుసుకుని బేబిని నియోనెటల్ కేర్ ద్వారా ఆక్సిజన్ అందించడంతో కొంత సమయానికి ఆ బిడ్డ ఆరోగ్య స్థితి మెరుగు పడడం వలన దగ్గరలో ఉన్న గరుగుబిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యవసర సమయానికి వంగర 108 స్పందించి తొందరగా రావడం వలన రెండు నిండు ప్రాణాలను కాపాడినవారయ్యారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలో పారిశుద్ధ్యం మెరుగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. బుధవారం ప్రకాష్‌నగర్‌కాలనీలో మురికి కాలువల్లో పేరుకుపోయిన మురికిని కార్మికుల చేత తొలగించారు. అలాగే ప్రజారోగ్యం దృష్ట్యా క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు కూడా ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ ఆర్ యోగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సిబ్బందికి ఆర్థిక క్రమశిక్షణ అవసరం

ఆమదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



గ్రామీణ స్వయంశక్తి సంఘాల మహిళల ఆర్థిక అవసరాలకు గ్రామ సంఘాలు, మండల సమాఖ్య నుంచి తీసుకున్న అప్పుల రీపేమెంట్ శతశాతం ఉండాలని సిబ్బంది అందరికి ఆర్థిక క్రమశిక్షణ అవసరమని వైఎస్సార్ క్రాంతి పథం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్ తెలిపారు. బుధవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన విఓఎలు కమ్యూనిటీ సిఆర్‌పిలు, సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతినెలా గ్రామ సంఘం సమావేశంలోనే లోన్ రీపేమెంట్ షెడ్యూలును సభ్యులందరికీ తెలియజేయాలని గ్రామ సంఘం సమావేశంలోనే రశీదు ఇచ్చి వసూలు జరపాలని, నగదు పుస్తకంలో నమోదు చేసి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు లావాదేవీలు జరపవద్దని ఆన్‌లైన్, చెక్కు రూపంలో లావాదేవీలు జరగాలని సూచించారు. ప్రతి నెలా 10వ తేదీలోగా ప్రతి గ్రామ సంఘం నుంచి డిమాండు కలెక్షన్, బ్యాలెన్స్ వివరాలు ఖచ్చితంగా మండల సమైఖ్యకు తెలపాలని వివరించారు. డిపిఎం ఐబి మోహనరావు మాట్లాడుతూ సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య పాటించాల్సిన కట్టుబాట్లును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కూర్మారావుతో పాటు మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, కోశాధికారి రేణుక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రియల్‌మీ కేర్ సర్వీస్ సిస్టమ్ ప్రారంభం

బలగ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్‌రియల్‌మీ వినియోగదారుల కోసం ఎండ్‌టు ఎండ్ కస్టమర్ సపోర్ట్ కోసం రియల్‌మీ కేర్ సర్వీస్ సిస్టమ్‌ను ప్రారంభించినట్లు రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈఓ మాధవ్ షేత్ తెలిపారు. భారతదేశంలోని రియల్‌మీ 70 మిలియన్ పైగా వినియోగదారులు ఇప్పుడు వాట్సాప్ నుంచి సోషల్ మీడియా వరకు దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా సేవా కేంద్రాల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టచ్-పాయింట్‌లలో కస్టమర్ సేవలను సులభంగా యాక్సెస్ చేయవచ్చని వివరించారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని హుండీలు బుధవారం లెక్కింపు జరిగింది. 45వ రోజులకు గాను హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి తదితర వివరాలను వెల్లడించారు. నగదు హుండీలో 29 లక్షల 25వేల 447 రూపాయలు, బంగారం 61 గ్రామంలో వంద మిల్లీ గ్రాములు, వెండి ఒక కేజీ 10 గ్రాములుగా ఫారన్ కర్సెన్సి యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా 6డాలర్స్, సింగపూర్ 1డాలర్, యుఏఈ 10దిర్రామ్స్ వచ్చినట్లుగా హుండీల లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర ్మకర్తలు బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎస్ ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయకార్యనిర్వహాధికారి వి రాంబాబు, విశాఖపట్నం దేవాదాయ ధర్మదాయ శాఖ తనిఖీదార్ బి వసంతకుమార్, హరిసేవ సంఘం సభ్యులు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయ మేనేజర్ కె పవన్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 49వ వార్డులో కె కె రాజు, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు పర్యటన



అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జీవీఎంసీ 49వ వార్డు పరిధి ఏఎస్ఆర్ నగర్ తదితర మురికివాడల్లో విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు కలిసి బుధవారం ఉదయం విస్తృత పర్యటన చేపట్టారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన కమిషనర్ పారిశుధ్య పనుల నిర్వహణపై గృహ యాజమానులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన గెడ్డలను



పరిశీలించిన ఆయన గెడ్డలపై ఆక్రమణలను గుర్తించారు. ఈ విషయాన్ని కె కె రాజు కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. స్పందించిన ఆయన రెవెన్యూ అధికారులను సమన్వ యపరుస్తూ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మురికివాడల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాల్లో ఉన్న గెడ్డలు, కల్వర్టులు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఆయా ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని కమిషనర్ రాజాబాబును కెకె రాజు కోరారు. అదేవిధంగా నిరంతరం ఆయా ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై పూర్తి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, సి ఎం హెచ్ వో శాస్త్రి, జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, టౌన్ ప్లానింగ్ అధికారి అరుణవల్లి, ఈఈ శ్రీనివాస్, ఏ ఈ గణేష్, ఐ రవికుమార్, సరస్వతమ్మ, అదిరెడ్డి, శ్రీను, ఢిల్లీరావు, సుధాకర్, రామకృష్ణ, శివప్రసాద్, శంకర్, శ్రీరాములు, ఉమామహేశ్వరరావు కన్నయ్య, అప్పారావు, కె రామకృష్ణ, కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైపిసి విద్యార్థులకు ఫిజయోథెరపిలో ప్రవేశం

రుషికొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరిపి ద్వారా నిర్వహిస్తున్న బ్యాచలర్ ఆఫ్ ఫిజియోథెరపి కోర్సులో బైపిసి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్టు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మాధురి కాశీ తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలో బయాలజీ, ఫిజిక్స్ సబ్జెక్టులలో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి బ్యాచలర్ ఆఫ్ ఫిజియోథెరిపి కోర్సులో ప్రవేశాలు, కల్పిస్తామన్నారు. నీట్‌లో అర్హత సాధించిన వారు సహితం నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. పూర్తి సమాచారం కోసం విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరిపిని సంప్రదదించాల్సిందిగా (ఫోన్ 8880884000) సూచించారు.

# ఓటు మన భవిష్యత్

## పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ కలెక్టర్ ఏ.మల్లికార్జున్



అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఓటు మన హక్కే కాదు మన బాధ్యత కూడా అని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు గాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటు హక్కును పొందాలని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు వేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి క్యాంపెయిన్ చేయడం జరిగింది. విశాఖపట్నం ఉత్తరాంధ్ర అన్ని జిల్లాలో కూడా ఈ క్యాంపెయిన్ చేయడం జరుగుతుందని కుమారస్వామి తెలిపారు. అదేవిధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖపట్నం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజుగౌడ్ మాట్లాడుతూ మనీ, మద్యంలకు లొంగిపోకుండా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వారణాసి అన్నాజీ రావు మాట్లాడుతూ ప్రతి గ్రాడ్యుయేట్ మహిళ కూడా ఓటరుగా నమోదు చేసుకొని మహిళలందరూ కూడా పూర్తిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ లీడర్ డాక్టర్ వెంకట్ నాయుడు, నాయకురాలు విజయ వినీత కోణాల రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నక్క పద్మ, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, వెంకట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

★ **I, KONATHALA VARA LAXMI** W/o Konathala Durga Prasad Rao R/o 1-91-14/3, LIG 173/5, SEC:5, MVP Colony, Vizag chan ging my name from Konathala Vara Laxmi To Konathala Vara Lakshmi henceforth being called as **KONATHALA VARA LAKSHMI** for all purposes.

**(Ro.No.35327)**

★ **I, CHEEDARLA DURGA PRASAD** S/o. Cheedarala Lakshmi Kantam R/o 30-3-3, F.No. 12, Raaga Suvasa Apts., Assam Gardens, Daba gardens, Vizag Changing My Name From Cheedarla Durga Prasad To Cheedarala Durga Prasad S/o Cheedarla Lakshmi Kantam Henceforth Being Called As **CHEEDARALA DURGA PRASAD** For All Purposes.

**(Ro.No.35367)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుకని అధికారులతో మాట్లాడి కొనిన వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు,



కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, డైరెక్టర్స్ ఆళ్ళ శివగణేష్ నూకురాజు, సంపంగి శ్రీను, వార్డ ఇంచార్జ్ పీలా నీలిరవి, మరియు కె చిన్న యరంశెట్టి శ్రీను, కృపా తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన



ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ, లక్ష్మీనగర్‌లో బుధవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై పూజ కార్యక్రమాలతో సుమారు 33.5 లక్షల జీవీయంసీ నిధులతో రోడ్లు, కాలువాలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఏఈ అప్పాజీ, వర్క్ ఇన్సీస్పెటర్ ప్రసాద్, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, పాడ్రంకి శ్రీనివాస్, పిల్లి వీర్రాజు, కాకర గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




అమరావతిలో ఏపిఈడబ్ల్యుఐడిసి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఏపిఈడబ్ల్యుఐడిసి చైర్మన్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ (అల్లిపురం, ప్రభాతవార్త)

# మాడుగుల సచివాలయంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల నియోజక వర్గం మాడుగుల సచివాలయంలో బుధవారం రెండవ రోజు రెండవ విడతగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ



కొనసాగుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. మాడుగుల సచివాలయంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటలవరకు సాగిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటి వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీస్తూ ముందుకు సాగుతున్నారు.

# బాధిత కుటుంబానికి వైఎస్సాఆర్ బీమా అందజేత

ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు రాజీవ్‌నగర్‌లో నివాసముండే తిరుమలరాజు శివవర్మప్రసాద్(40) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. దీంతో వైఎస్సాఆర్ భీమా పథకం ద్వారా తక్షణ సాహాయం కింద బుధవారం వారి కుటుంబ సభ్యులకు 10 వేలు రూపాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ అప్పలనాయుడు, రాష్ట్ర నగరాలు కమిటీ డైరెక్టర్ కె. మోహాన్‌రావు, సత్యనారాయణ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బొని శ్రీను, మైనారిటీ సెల్ జహంగీర్, గోపి, బూత్ కన్వీనర్ ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బాధ్యత గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నేదే మా ఆశయం

## విశాఖ వేలీ ప్రధానాచార్యులు డా॥ ఈశ్వరి ప్రభాకర్

ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



సమాజాభివృద్ధికై తమవంతు బాధ్యతను బాధ్యతగల పౌరులుగా మా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నేదే మా పాఠశాల యొక్క ఆశయమని విశాఖ వేలీ ప్రధానాచార్యులు డా॥ ఈశ్వరి ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విశాఖ వేలీ పాఠశాలలో ది జాయ్ ఆఫ్ గివింగ్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ కు మేము సైతమంటూ అన్నీ రంగాలతో పాటు సేవా రంగంలో కూడా విశాఖ వేలీ విద్యార్థులు ముందడుగు వేశారని, గతంలో కంటే మెరుగైన సేవా మార్గమును ఎంచుకొని నగరంలో అనేక స్వచ్ఛంద సంస్థలకు బియ్యం, పప్పులు, పుస్తకాలు మొదలైనవి అందించారన్నారు. మా విద్యార్థులు ఇదే విధంగా ప్రతి ఏడాది ఉదారతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానానంద ఆశ్రమం, శాంతి ఆశ్రమం, జామ్యా ఫైజుల్ మదారస ఆశ్రమం, బాబా ఆశ్రమం, ఎస్ఓఎస్ , రెడ్ క్రాస్ వసతి గృహం సంస్థల నిర్వాహాకులు హాజరయ్యారు.

# ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కెకె రాజు

అల్లిపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



54వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్నప్పుడు గమనించిన పలు సమస్యలపై విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు బుధవారం కలెక్టర్ ఏ.మల్లికార్జునకి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా 1086308 నెంబర్ గల సచివాలయం పరిధి నుంచి సచివాలయం భవనం దూరంగా ఉండడంతో ప్రజలకు ఏ సమస్య ఉన్న ఇబ్బంది పడుతున్నామని చాలామంది విన్నవించారు. ఈ విషయమై స్థానికులతో చర్చించిన అనంతరం ప్రసుతం 54వ వార్డు జ్యోతినగర్‌లో ఒక మహిళ ప్రభుత్వానికి ధానంగా ఇచ్చినటువంటి 550 అడుగుల చదరపు గజాలు విస్తీర్ణంలో ప్రస్తుతం 1086307, 1086308 సచివాలయం అంగన్వాడీ కేంద్రం, వార్డు కార్యాలయానికి ఉపయోగిస్తే బాగుంటుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు కలెక్టర్‌కు సూచిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# రైతుల పాదయాత్ర ఆదరణ చూస్తూ తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం



అనకాపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

అమరావతి రైతులు పాద యాత్రకు వస్తున్న అమరావతి రైతులు పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ప్రభుత్వానికి వణుకు పడుతుందని వారి పార్టీ శ్రేణులకు ఉసిగొలిపి కొన్ని ప్రాంతాల్లో దాడులు చేయించడం వైసీపీ ధమనకాండకు నిరద్శనం అని మాజీ శాసనమండలి సభ్యులు అనకాలపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధా నాగజగదీష్ తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసలి నాయడు, జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మూడు ముక్కల రాజధాని అధికారం శాసనసభకు లేదని తెలిసి కూడా జగన్‌రెడ్డి వికేంద్రీకరణ పేరుతో మూడు ప్రాంతాల్లో ప్రాంతీయ కుల విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఉత్తరాంధ్రలో భూదందాల దోపిడీ నుంచి సంక్షేమ పథకాలు కోతల నుంచి ప్రజలపై వేసిన పన్నులు బాదుడు నుంచి తన ముఠా ఆరాచకాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుట్రలో భాగమేనని గుడివాడ పాలకొల్లు తణుకు, నిడదవోలు, నిన్న రాజమండ్రిలో ఏటీఎం బ్యాచ్‌లను ఏర్పాటు చేసి అమరావతి మహిళా రైతులపై వాటర్ బాటిల్స్ చెప్పులు, రాళ్ళుకిరోసిన్ బోటిల్స్ వేసి ఆరాచకం భయాందోళన కలిగించి యాత్రను భగ్నం చేయడానికి పార్లమెంటు సభ్యుడైన మార్గాన భారత్ దగ్గర ఉంచి పోలీసులు సహకారంతో దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీరామ్మూర్తి అన్నారు. రాష్ట్రంలో అనేకమైన సమస్యలు ఉన్నప్పటికి వైకసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలివేసి 1050 రోజులుగా అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం పాలకుల గర్జనల చేయడం భారతదేశం మొత్తం మీద ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వంలోనే చూస్తున్నామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రజలను చూసి భయపడుతూ బారిగేట్లు ఏర్పాటు చేసుకొని రోడ్డుకి ఇరుపక్కల దేరాలు ఏర్పాటు చేసుకొని షాపులు మూయించి పాఠశాలలకు సెలవులు ప్రకటించి ఇంత దీనస్థితిలో ముఖ్యమం త్రి పర్యటన జరుగుతున్నాయి. అంటే ప్రజా వ్యతిరేకతను ఎక్కడ చవి చూడవలసి వస్తుందో అన్న ఆందోళనతో జగన్‌రెడ్డి ఉన్నారని నాగజగదీష్ అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. అమరావతి రైతులకు ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాగజగదీష్ అన్నారు. అమరావతి రైతులకు ప్రజాస్వామ్యవాదుల అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం తెలుపుతున్నారని దీన్ని చూసి ఓర్వలేకే మాఫియా ముఠాలు పేటీఎం బ్యాచిలను ఏర్పాటుచేసుకొని భగ్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని రాష్ట్రీ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతిని రాజధానిగా మద్దతు పలుకుతున్నారని వైసీపీ మంత్రులు శాసనసభ్యులు పార్టీ శ్రేణులు కూడా వారి అంతరాత్మయుగా అమరావతి రాజధానిగా ఉండాలని కోరుకుంటున్నారని ఒక్క జగన్‌రెడ్డి ఒత్తిడి వల్లే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని జగదీష్ శ్రీరామ్మూర్తి ముసిలినాయుడు వ్యాఖ్యానించారు.

# ఏయూను సందర్శించిన అమెరికన్ కాన్సులేట్ అధికారులు

## ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో భేటీ



ఏయూ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వ విద్యాయాన్ని అమెరికన్ కాన్సులేట్ అధికారులు బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో వీరు భేటీ అయ్యారు. ఏయూలో ఉన్నత విద్య సర్టిఫికేట్ల జారీ విధానం భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై చర్చించారు. ఏయూ సర్టిఫికేట్‌ల జారీలో అనుసరిస్తున్న భద్రత ప్రమాణాలు ప్రత్యేకతలను వీసీ ప్రసాద్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా అమెరికన్ కాన్సులేట్ స్పెషల్ ఏజెంట్ ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ అధికారిణి ఎరిన్ ఇ ఫిషర్ మాట్లాడుతూ వీసాల మంజూరులో సర్టిఫికేట్లు జారీకి ఏయూ చేపడుతున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, అభినందించారు. ఏయూ నుంచి విలువైన సూచనలు తాము ఆహ్వానిస్తున్నాయన్నారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకమైన యాప్‌ను కాన్సులేట్ తయారు చేయాలని సూచించారు. కాన్సులేట్‌కు దరఖాస్తు చేసే సంబంధిత విద్యార్థి సర్టిఫికేట్లను యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తద్వారా తనిఖీ పరిశీలన వంటివి సులభమవుతాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్. పాలకమండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ వి విజయలక్ష్మీ, పేరి శ్రీనివాసరావు, ఎస్ కె భట్టి, డీన్ ఆచార్య ఎన్ కిషోర్ బాబు, ఆచార్య గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

APGVB

రిటైల్ అస్సెట్స్, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్, విశాఖపట్నం. ఫోన్ : 8331019298.
ఇ-మెయిల్ : rasmec9906@apgvbank.in

**స్వాధీనత ప్రకటన** రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ మొహమ్మద్ అబ్దుల్ రజక్, తండ్రి. ఎండి అలీ ముర్తాజా (లేటు)**, డి నెం.20-103-5, గొల్ల వీధి, ఎవిఎన్ కాలేజీ దగ్గర, చెంగలరావు పేట, విశాఖపట్నం-530001. **మరియు :** డోర్ నెం.8-92/13, ఫ్లాట్ నెం.3, రెండవ అంతస్తు, గోల్డెన్ రెసిడెన్సీ, హెచ్.పి.సి.ఎల్ లే-అవుట్, బక్కన్నపాలెం, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం-530048 **(పోతినమల్లయ్యపాలెం బ్రాంచి - ఖాతా నెం. 73137684131)** వారి బకాయి సొమ్ము **తేది.13.06.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.3,66,209/- (అక్షరాల మూడు లక్షల అరవై ఆరు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + 14.06.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.14.06.2022** న **డిమాండ్ నోటీసును** జారీ చేసినారు మరియు **తేది.30.06.2022** న సంక్షిప్త డిమాండ్ నోటీసును పత్రికలలో ప్రచురించినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.15.10.2022 న నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.13.06.2022** నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.3,66,209/- (అక్షరాల మూడు లక్షల అరవై ఆరు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + 14.06.2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవితో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రిటైల్ అస్సెట్స్ అండ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్ (RASMECCC), విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ప్రకారం ఋణగ్రహీత తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లాలోని రూరల్ మండలం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెంలు.77/3,4,5, 78/3ఎ, 3బి, 3సి,4,5,6, 7ఎ, 9,12, 80/1ఎ, 2ఎ, 2బి, 3బి, 5ఎ, 5బి, 81/6,8,9,10,11,12,13 ప్రకారం ఉడా ఆమోదిత లే-అవుట్ ఎల్.పి.నెం.23/91 లోని ఫ్లాట్ నెంలు.92 & 93 వద్ద గల 622 చ॥గ॥లు విస్తీర్ణంలోని 31 చ॥గ॥లు లేదా 25.9 చ॥మీ॥లు గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న **"గోల్డెన్ రెసిడెన్సీ"** నందు రెండవ అంతస్తులోని డోర్‌నెం.8-92/13 లోని 690 చ॥అ॥లు విస్తీర్ణంలోని (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలతో కలిపి) ఫ్లాట్ నెం.3 తో గల అసెస్‌మెంట్ నెం.100009/11045, విద్యుత్‌సేవా కనెక్షన్ నెం.116597పి019005720 మరియు 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. **ఫ్లాట్ నెం.92 యొక్క హద్దులు : తూర్పు** : 30 అ॥ల రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం.101, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.93, **దక్షిణం** : ఫ్లాట్ నెం.91. **ఫ్లాట్ నెం.93 యొక్క హద్దులు : తూర్పు** : 30 అ॥ల రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం.100, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.94, **దక్షిణం** : ఫ్లాట్ నెం.92. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్-3 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఫ్లాట్ నెం.3 మరియు 4 యొక్క ఉమ్మడి గోడ, **ఉత్తరం** : ప్రవేశం, కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.

తేది : 15.10.2022 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## సీతమ్‌లో ఇండక్షన్ ప్రోగ్రాం

**మాధవధార, అక్టోబర్ 19 ప్రభాతవార్త**




సీతమ్‌లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అలజంగి ఉదయ్ కుమార్‌చే డిజైన్ యువర్ ఫ్యూచర్ అనే అంశంపై సెషన్ నిర్వహించడమైనది. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్ కోసం ముందుస్తు ప్రణాళిక వేసుకోవాలని, అందరికీ సమానంగానే నైపుణ్యాలు కలవని, ప్రతిఒక్కరూ తమ లక్ష్యాలను చేరుకోగల శక్తి, సామర్థ్యాలు కలిగి ఉన్నారని, ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదల, లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆకాంక్ష, కఠోర పరిశ్రమ ఉంటే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. విద్యార్థులకు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, నైపుణ్యాలకు పదునుపెట్టడం, కెరీర్ ప్లానింగ్ మొదలైన అంశాలపై ఉదయ్ కుమార్ అవగాహన కలిగించారు. డా.శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సెషన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, అధ్యాపకులు, ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యారంగ సమస్యలకు ప్రభుత్వ విధానాలే కారణం :యూటీఎఫ్

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గత కొద్ది సవత్సరాలుగా గిరిజన విద్యా రంగంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్ విమర్శించారు. అక్టోబర్ 17 నుంచి 22 వరకు గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జీపు జాతా మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పాడేరు ఐటీడీఏ పరిధిలోని ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వి.మహేష్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం స్థాపించబడిన ఆశ్రమ పాఠశాలల్లో కనీసం మౌళిక సదుపాయాలు లేకపోవడం, ఉపాధ్యాయులను, వార్డెన్లను, ఏ.ఎన్.మ్, కుక్, కమాటి, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్‌లను నాన్ టీచింగ్ స్టాఫ్ ఏమి లేకుండా నాణ్యమైన విద్య అందించడం ఎలా సాధ్యమో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నాటి మెస్ చార్జిలని అమలు చేయడం అంటే విద్యార్థులను పస్తులతో పడుకోబెట్టడం, నాణ్యమైన ఆహారం లేకుండా చేయటం వల్ల మంచి చదువు ఎలా వస్తుందో చెప్పాలని కోరారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 680 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని ఒకే ఉపాధ్యాయునితో బోధన, బోధనేతర పనులు నిర్వహించడం కష్టంగా ఉందని చెప్పారు. 1, 2వ తరగతి విద్యార్థులకు మాతృభాషైన గిరిజన భాషతో అనుసంధానం చేసి బోధించడం ద్వారానే విషయం అవగాహన పెంపొందించే భాషా వాలంటీర్లను ఈ సంవత్సరం నియమించకపోగా గత సంవత్సరం బకాయిలను కూడా చెల్లించకపోవడం గిరిజన భాష మీద, చదువు మీద సవత తల్లి ప్రేమ ప్రభుత్వం చూపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో 500 పైగా ఉన్న ఉన్నత పాఠశాలలో పండిట్, పీఈటీల పోస్టులను అప్గ్రేడ్ చేయకుండా ఆర్థిక శాఖ క్కొరీ పేరుతో తాత్సారం చేస్తుందని విమర్శించారు. జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు కొట్టివేస్తే దాని అమలు కోసం ప్రయత్నం చేయకపోవడం వల్ల పాఠశాలలో ప్రమోషన్ ప్రక్రియ ఆగిపోయిందని ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు డీఈవో పోస్టులు మూడు డివై ఈవో పోస్టులు అలాగే ఏజెన్సీ మండలాల్లో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి నియామకం కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వం జీవో నెంబర్ 3 పునఃరుద్దరించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సి.ఆర్.టిలకు గతంలో 12 నెలలు జీతం ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 10 నెలలకే పరిమితం చేయటం అలాగే 12 సిఎల్ మాత్రమే మంజూరు చేయడం వారిచేత వెట్టి చాకిరి చేయించుకోవడమేనని జీపు జాతా సందర్భంగా విమర్శించారు. పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.రాంబాబు, పి.దేముడు, బాబూరావు, జిల్లా కార్యదర్శి రఘునాథ్, ముంచంగిపుట్టు మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పుండరీ, వెంకట లక్ష్మీ, గోపీ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**దారెల సర్పంచ్ పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల-1, ప్రభుత్వ పాఠశాల-2ను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం అధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులకు ఓటరు నమోదు పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటును నమోదు చేసుకోవాలని గత తెలుగుదేశం పార్టీ హయాంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చేవారని గిరిజన ప్రాంతంలో చదువుకునే వారికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని విదేశీ విద్య ద్వారా అనేక మంది పేద విద్యార్థులు వెళ్ళి చదువుకునే అవకాశం గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిందని కానీ నేడు కనీసం పట్టించుకునే స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని పాంగి పాండురంగ స్వామి ఎద్దేవా చేశారు. మండల అధ్యక్షుడు బలరాం, మండల జనరల్ సెక్రటరీ కె.జాగత్రాయ్, దార్రెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, వనభసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, టీడిపి సీనియర్ నాయకులు బాబూజీ, రఘుపతిపడల్, ఆర్ కొండలరావు, మండల టిఎన్ఎస్ఎఫ్ప్రతినిధి ఎం.చిన్నిబాబు, సోమేష్, పి.కామేష్, జె.రామరావు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్బరాజు వర్మ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



యలమంచిలి నుండి ఏటికొప్పాక వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న నేల బావిలో కారు పడి మరణించిన పి.సుబ్బరాజు వర్మ కుటుంబ సభ్యులను యలమంచిలి నియోజక వర్గ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు బుధవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా తనకు సుబ్బారాజువర్మతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అన్ని విధాలా సుబ్బరాజు వర్మ కుటుంబానికి అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడనవసరం లేదని ఆయన కుటుంబ సభ్యులతో అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము తదితరులు ఉన్నారు.

## డివైడర్‌ని ఢీకొని బైకిస్టు మృతి



**యలమంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండలంలో కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద బుధవారం నాడు జాతీయ రహదారిపై జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో సింగంపల్లి గౌరీ శంకర్(18) మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. ఈ ఘటనపై రూరల్ ఇన్‌చార్జ్ ఎస్సై కె.పాపినాయుడు ఇచ్చిన వివరాలు ప్రకారం విశాఖపట్నం జిల్లా గాజువాకకి చెందిన సింగంపల్లి గౌరీ శంకర్, రెడ్డి సాయికృష్ణ ప్రసాద్‌లు ద్విచక్రవాహనంపై గాజువాక నుంచి కాకినాడ వెళ్తున్నప్పుడు తెల్లవారుజామున యలమంచిలి మండలం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద గల జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ ని ఢీకొనడంతో గౌరీ శంకర్ అక్కడికక్కడే మృతి చెందగా వాడ చీపురుపల్లికి చెందిన రెడ్డి సాయి కృష్ణ ప్రసాద్‌కి గాయాలవ్వడంతో యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు.

## రూ.20వేలు విలువ చేసే కల్తీ నిత్యావసర సరుకులు స్వాధీనం

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



లక్ష్మీపురం వారపు సంతలో ప్రజల మధ్య కాల్చివేసిన నిత్యావసర సరుకులు మండల పరిధిలో గల మారుమూల లక్ష్మిపురం పంచాయితీ కేంద్రంలో బుధవారం జరిగిన వారపుసంతలో ముంచింగిపుట్టు మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సోనియా ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో కల్తీ సరుకులు అయినా వంట నూనె, ఖైనీలు, గుట్కాలు, కల్తీ పానీయాలు, కల్తీ కారము, సమయం దాటిపోయిన నిత్యావసర సరుకులను స్వాధీనపరచుకుని లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాథ్, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజల సమక్షంలో కల్తీ నిత్యావసర సరుకుల కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ త్రినాధ్ మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రం జోలపుట్ గ్రామాలకు చెందిన నిత్యావసర సరుకుల వ్యాపారం చేసే వ్యాపారస్తులు అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని కల్తీ సరుకులు అమ్మడంతో గిరిజన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ నిత్యావసర సరుకులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, సమయం దాటిపోయిన సరుకులను అమ్మరాదని అటువంటి వ్యాపారస్తులకు పై చర్యలు తప్పవని ఆయన అన్నారు. అనంతరం వినియోగదారుల గపుడ్ విజిలెన్స్ మండల అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వారపు సంతల్లో అమాయక గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారస్తులు కల్తీ నిత్యావసర సరుకులు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వాటిని గుర్తించి చర్యలు చేపడతామన్నారు. దీంట్లో భాగంగానే సుమారు రూ.20 వేల నిత్యావసర సరుకులైన వంట నూనె, కారం, కల్తీ పనియాలు, పప్పులు, పాడైన, ఉప్పు బెల్లం, నూనె,తదితర నిత్యవసర సరుకులు స్వాధీనపరచుకొని ప్రజల మధ్య కాల్చి బూడిద చేశామన్నారు. వ్యాపారస్తులు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫుడ్ విజిలెన్స్ సూర్య జ్యోతి, ఫుడ్ అడ్వైజర్‌లు కాంతారావు మోహన్, రేయ్యాలా, నాగభూషన్, సంఘ సభ్యులు బి.పూర్ణారావు, గాశిరం, వైసీపీ నేత సాధురం నీలకంఠం, బుంగ పుట్, లక్ష్మీపురం గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్నీ పరిరక్షించుకోవాలి

**పాడేరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు మినిస్టర్ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మోయాస్, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం యూనిట్ వన్ టూ ఆధ్వర్యంలో, నెహ్రూ యువకేంద్రం విశాఖపట్నం వారి సౌజన్యంతో కళాశాలలో క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వలుము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరిసరాలను శుభ్రపరుచుకోవాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని, స్వచ్ఛభారత్‌లో యువత పాల్గొనాలని సూచించారు. వాలంటీర్లు కళాశాల మైదానంలో పిచ్చి మొక్కలను గార్డెన్లను శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ జి గౌరీ శంకర్‌రావు మాట్లాడుతూ ఈ నెలలో ముఖ్యమైన పబ్లిక్ స్థలాలలో బస్‌స్టేషన్ గవర్నమెంట్ హాస్పిటల్ కళాశాల క్యాంపస్ మార్కెట్స్ మెయిన్ రోడ్స్ ముఖ్యమైన టూరిస్ట్ స్థలాలను వాలంటీర్లచే క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్ రసూల్ సీనియర్ అధ్యాపకులు ఏ మురళీధర్‌రావు డా.వి రమేష్ బాబు నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త శివ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోల కంచుకోటలో ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆకస్మిక పర్యటన

**గిరిజన ప్రజల భవిష్యత్తుకు సహకరిస్తాం:ఎఎస్పి**

**నర్సీపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన మావోయిస్టుల కంచుకోటలుగా పేరుగాంచిన గ్రామాలలో గత మూడు రోజులుగా చింతపల్లి ఏఎస్పీ కొమ్ము ప్రతాప్ శివ కిషోర్ పర్యటించారు. గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీలో గల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సువ్వపల్లి, చిన్న బూసికొండ, పెదబూసి కొండ, బత్తునూరు, లేతమగ్రి, పాత్రుని గుంట, గాలి కొండ వంటి ప్రాంతాలలో పర్యటించి గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా పోలీసు శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు అందిస్తున్నటువంటి సబ్సిడీలను ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కూడా దోహదపడాలని దీని కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటుందని ఏఎస్పి తెలిపారు. ప్రజలెవరు చట్ట విరుద్ధమైన మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడవద్దని మావోయిస్టులకు సహకరిస్తే చట్టపరమైన చర్యలు చేపడుతూ జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామస్తులకు ఉచితంగా మెడిసిన్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. సీలేరు ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో బిజెపి నాయకుడిపై దాడి

**మెనూ అమలుకై ప్రశ్నించినందుకే దాడి చేశారంటున్న చిరంజీవి**

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట పంచాయితీకే కోడిసింగి గ్రామంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవిపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళ్తే తమ స్థానిక గ్రామమైన కే.కోడిసింగి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్నటువంటి మెనూ విషయమై సంబంధిత అంగన్వాడీ టీచర్‌ని ప్రశ్నించగా నువ్వెవరు ప్రశ్నించడానికి అనే ఉద్దేశంతో అంగన్వాడీ టీచర్ కుమారుడైనటువంటి వ్యక్తి అమానుషంగా దాడి చేయడం జరిగింది. స్వల్ప గాయాలతో ఉన్నటువంటి బోండ్ల చిరంజీవిని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన గూడెంకొత్తవీధి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం జీకేవీధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన వారిని శిక్షిస్తామని అన్నారు.

## మండలంలో పౌరసరఫరాల శాఖ ఎండి సుడిగాలి పర్యటన

**చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 19 ప్రభాతవార్త**



పౌర సరఫరాల శాఖ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ ప్రతాప్ రెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మండలంలోని గొందిపాకల పంచాయతీ కేంద్రంలో ఆ శాఖ చింతపల్లి మేనేజర్ సింహా చలంతో కలిసి పర్యటించిన ఆయన గొందిపాకలలో కాఫీ బెడ్లు (కల్లాలను)ను క్షుణ్ణంగా పరిశీలించారు. కాఫీ పార్చిమెంట్ రూ.270, చెర్రీ రూ.135లుగా రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయించిందని, అడవి తేనే రూ.175 నుంచి రూ.200 ధరలు పెంచి నట్లు ఆయన వివరించారు. అనంతరం స్థానిక డివిజనల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లను తనిఖీ చేశారు. గోడౌన్‌లో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అదే క్రమంలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రధానోపాధ్యాయుడు కొండలరావు, వసతి గృహ నిర్వాహకురాలు నూకరత్నంలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మెనూ సక్రమంగా అందించాలని ఆయన సూచించారు. విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహ పరిస్థితులపై ఆరా తీశారు. తమ శాఖ ద్వారా ఆశ్రమ వసతిగృహ పాఠశాలలకు అందిస్తున్న సరుకులు వసతి గృహ నిర్వాహకులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు గ్యాస్ పంపిణీ విషయంలో పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల వరకు సుమారు రూ. 50 లక్షల 32 వేల సొమ్ము బాకీ ఉందని, కనీసం 30 లక్షలైనా అడ్వాన్స్‌గా ఇవ్వాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. నెల రోజులలో ఐటీడీఏ నుంచి సొమ్ము జమ కాకపోతే వచ్చే నెల నుంచి పాఠశాలలకు గ్యాస్ పూర్తిగా నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు మేనేజర్ సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మ్యూటేషన్‌కి కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు అవసరం : సర్పంచ్ పుష్పలత

**చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్ 19 ప్రభాతవార్త**



భూమి హక్కుదారులు మ్యుటేషన్ చేసుకునే ముందు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు అవసరమని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. వీఆర్వో కృష్ణారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ యజమాని మృతి చెందితే వారసులకు భూమి పొందాలంటే కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలతో మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే సులభతరంగా ఆ పట్టాలను విడదీసి హక్కు దారులుగా వారసులు పట్టాలు పొందవచ్చని అన్నారు. మరి కొంతమందికి రెండు ఎకరాలకు బదులుగా నాలుగు లేక ఐదు ఎకరాలు చొప్పున సాంకేతిక సమస్య వలన నమోదయిందని, మరలా ఇటువంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ఉండాలంటే స్థానిక తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, వీఆర్వో కృష్ణారావులు మాట్లాడుతూ ఈ సమస్యలు మండలంలో ప్రతి పంచాయితీలో ఉన్నాయని, ఈ సమస్యలను ఎప్పటికప్పుడు తమ శాఖ ఉన్నత అధికారులు, కింద స్థాయి ఉద్యోగులతో సమీక్షించి పునరావృత్తం కాకుండా చూస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, గ్రామ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## 16 తులాల బంగారు ఆభరణాలు రికవరీ

**నర్సీపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని డి.రాఘవేంద్రరావు ఇంట్లో జరిగిన చోరీకి సంబంధించి ఆరు లక్షల రిలీవ్ చేసే బంగారు ఆభరణాలను రికవరీ చేశామని డిఎస్పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 17న రాఘవేంద్రరావు ఇంట్లో చోరీ జరిగిందన్నారు. బాధితుడు 16 తులాల బంగారు ఆభరణాలు 22000 నగదు ఐపాడ్ పోయినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. కేసు నమోదు చేసి పట్టిన సీఐ గణేష్ ప్రత్యేక టీం ఏర్పాటు చేసి దొంగతనం జరిగిన ఒక రోజు వ్యవధిలోనే రికవరీ చేశామన్నారు. పాత నేరస్తుడు కోండ్రపు శ్రీనివాసరావుని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించిన అన్నారు. అతను వద్దనుండి 34 తులాల బంగారు ఆభరణాలు, సెల్ఫోను 22,000 నగదు రికవరీ చేశామన్నారు. బాధితుడు ఎన్ని తులాల ఆభరణాలు పోయే అవగాహన లేక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి నుండి 34 తులాల బంగారం రికవరీ చేసి ఇచ్చేమన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించమన్నారు.

## గిరిజన రైతులు గిట్టు బాటు ధరకు కాఫీ విక్రయాలు

**కాఫీ బోర్డు ఉపసంచాలకులు అశోక్**

**పాడేరు, అక్టోబరు 19 ప్రభాతవార్త**



మార్కెట్టులో మంచి ధర పలికినపుడే కాఫీ ఉత్పత్తులను విక్రయించాలని కాఫీ బోర్డు ఉప సంచాలకులు అశోక్ అన్నారు. ఐటిడిఏ కాఫీ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయపు సమావేశ మందిరంలో గురువారం పాడేరు మండలంలో కాఫీ సాగు చేస్తున్న రైతులకు లైజాన్ వర్కర్లకు ఉద్యానవన సహాయకులతో కాఫీ విక్రయాలు, మర్కెట్టు సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్చిమెంటు కాఫీ ధర బెంగుళూరులో రూ.314లుగా ఉందన్నారు. అరబికా రకం రూ.180లు నుండి రూ.184లు ధర పలుకుతోందన్నారు. దళారులకు విక్రయిస్తే గిట్టుబాటు ధర రాదని చెప్పారు. ఏజెన్సీలో 1 లక్ష 25 వేల మంది రైతులు కాఫీ సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రూనింగ్, హీండ్లింగ్, కల్చర్ పనులు నకాలంలో చేస్తే మంచి దిగుబడులు వస్తాయని చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్ మాట్లాడుతూ మైక్రోఫైనాన్స్ రుణాలు తీసుకోకుండా బ్యాంకుల మండి వ్యవసాయ రుణాలు పొందాలని సూచించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను నకాలంలో తిరిగి చెల్లిస్తే బ్యాంకులు రుణాలు ఇస్తాయని చెప్పారు. కాఫీని డ్రై చేసి విక్రయిస్తే మంచి ధర వస్తుందన్నారు. జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార రావు, కాఫీ ఎడి శరత్, కాఫీ ఎఇఓ అప్పనాయుడు, కాఫీ రైతులు, లైజాన వర్కర్లు, ఉద్యాన వన సహాయకులు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రాధమిక పాఠశాలలో గ్లోబల్ ఎథిక్స్ డే

**తగరపువలస,అక్టోబర్ 19 ప్రభాతవార్త**



తగరపువలస, బంగ్లామెట్ట జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో హెచ్.ఎం. రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో గ్లోబల్ ఎథిక్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఎథిక్స్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పాఠశాలలు, సంస్థలకు నైతికతను మంచి కోసం, వారి దైనందిన జీవితంలో నైతికతను శక్తివంతం చేయడంలో తమ నిబద్ధతను ప్రదర్శించడానికి ఒక అవకాశమనీ అన్నారు. విద్యార్థులు తమ స్వంత గ్లోబల్ ఎథిక్స్ డే కార్యకలాపాలను రూపొందించడం. డిబేట్లు, ప్యానెల్ చర్చలు నిర్వహించడం, వీడియోలను భాగస్వామ్యం చేయడం, కథనాలను ప్రచురించడం, ఇంటర్వ్యూలు తదితర విషయాలను నిర్వహిస్తారని తెలిపారు. గ్లోబల్ ఎథిక్స్ డే సోషల్ మీడియా ప్రచారాలను ప్రారంభించడం, పర్యావరణ పరిశుభ్రత, కాన్వాసింగ్, ఫిల్మ్ ఫెస్టివల్స్ వంటివి ఉంటాయని చెప్పారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసా దేవి, నాంది టీచర్ పి.ఉషారాణి, ఉపాధ్యాయులు ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-మండల రూరల్ టిడిపి అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు**

**భీమునిపట్నం, అక్టోబర్ 19, ప్రభాత్లవార్త**



తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని మండల తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల రూరల్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియచేసి, ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. నవంబర్ 7తో ఓటరు నమోదు కార్యక్రమం ముగియనున్నందున మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి పట్టభద్రుల ఓటర్లను, ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న వారి బంధువులను కూడా గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి ఉద్యోగం, ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారిని గుర్తించి ఓటర్లు గా నమోదు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేశారు. రూరల్ టిడిపి నాయకులు సరగడ అప్పారావు, పరశురామ్, అనిల్ ప్రసాద్, కోరాడ రమణ, పతివాడ రాంబాబు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం

**తగరపువలస,అక్టోబర్19ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విశాఖపట్నం పర్యటనలో భాగంగా జనసేన నాయకులను అక్రమంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా అరెస్టు చేసినందుకు జనసేన నాయకులు ఆధ్వర్యంలో తగరపువలస డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అక్రమ అరెస్టులను ఖండిస్తూ వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకి రోజుకి ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోతుందని చెప్పారు. రాజ్యాంగేతర శక్తిగా మారిన ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం భావ్యం కాదని తెలిపారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కి సమస్యలను విన్నవించుకుకోవడానికి వచ్చామని తెలిపారు. అరెస్ట్ చేసిన ఇన్‌చార్జి సందీప్ పంచకర్లని, జనసేన నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు శాఖరి శ్రీనివాస్, బి.వి కృష్ణయ్య, పోతిన అనురాధ, కొయ్య శ్రీను, రామోజీ, సతీష్, నవిరి, రాజు, నందిక రోహిత్ రెడ్డి, చంద్ర సత్యనారాయణ, శంకర్ రెడ్డి, పాపారావు, ఉమ్మడి మొగ్గయ్య, గుడివాడ, కిరణ్, బొడు రాజు, భువనేశ్వరి, మైలపల్లి అనిల్, గోవింద్ బాలు, తమ్మిన అప్పలరాజు, కొనా నాని, రాంజీ సతీష్, ప్రశాంత్ గట్టుపల్లి, ఆకుల అభి, బాయిన ఆనంద్, జనసైనికులు పాల్గొన్నారు.

